www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
10.07.2024
సంపుటి:2 సంచిక:267

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## మోదీకి రష్యా అత్యున్నత పురస్కారం

- 140 మంది భారతీయులకు అకింతమన్న మోదీ
- రష్యా-భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కృషికి గుర్తింపుగా

..మిగతా 2 లో



# పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టంలేదు

### నిరుద్యోగులు నష్టపోకూడదనేదే ప్రభుత్వ ఆలోచన

- బావబామ్మర్దులు దమ్ముంటే దీక్ష చేయండి
- అమాయకులతో ఎందుకు చేయిస్తారు?
- బీఆర్ఎస్ పార్టీకి ఇక పుట్టగతులు ఉండవు
- ఆ పార్టీ ఖేల్ ఖతమ్
- అందుకే నిరసనల పేరుతో నాటకాలు
- త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు
- ప్రజాస్వామ్యం గురించి బీఆర్ఎస్ మాట్లాడటమా?
- పాలమూరు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేటీఆర్, హరీశ్ రావులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని అమాయక విద్యార్థులు, నిరుద్యోగులను వారు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే... బావబామ్మర్దులు ఇద్దరూ ఆమరణ దీక్షకు కూర్చోవాలని ఛాలెంజ్ చేశారు. పరీక్షలు వాయిదా వేసేవరకు ఆర్ట్స్ కాలేజ్ ముందు ఆమరణ దీక్ష చేయాలని అన్నారు. పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం లేదని.. నిరుద్యోగులు నష్టపోకూడదనేదే ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. కేసీఆర్ కు, బీఆర్ఎస్ కు పుట్టగతులు ఉండవనే ఇలా కుట్రలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు

..మిగతా 2 లో



## సిరాజ్ కు భారీ నజరానా

- నగరంలో ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం
- ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో



## ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి

- ఎన్ హెచ్ ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి భేటీ
- వివిధ సమస్యలను వివరించిన అధికారులు
- హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను ప్రారంభించండి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

2 లో

## నౌఖర్లు వస్తాయనే కాంగ్రెస్‌కు ఓటు

- కానీ ఆ పార్టీ నిరుద్యోగులను ముంచుతోంది
- మేనిఫెస్టో ఎప్పుడు అమలు చేస్తారు?
- ఆరు నెలల్లోనే కాంగ్రెస్ మీద అసహ్యం
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద కన్నెర్ర చేసి కేసీఆర్ ఓడిపోతేనే తమకు ఉద్యోగాలు వస్తాయని.. అందుకే నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన హామీలకు ఇప్పుడు చేతలకు పొంతన లేకుండా పోయిందని ఆరోపించారు. నిరుద్యోగులు

..మిగతా 2 లో



## రాహుల్ గాంధీది ఆస్కార్ లెవెల్ యాక్టింగ్

- నాటు నాటు పాట తర్వాత ఆయనకే అవార్డ్ దక్కాలి
- ఫిరాయింపులపై కాంగ్రెస్ రాష్ట్రానికో విధానమా?
- గోవా, కర్ణాటకలో తప్పుబడతారా? .. తెలంగాణలో చేర్చుకుంటారా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

..మిగతా 2 లో








# మోదీకి రష్యా అత్యున్నత పురస్కారం

**విశాలభారతి,వెబ్ డెస్క్:** రష్యా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీకి విశిష్ట గౌరవం దక్కింది. ఆ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ సెంయిట్ ఆండ్రూ ది అపోస్టల్'ను ప్రకటించింది. ఈ అవార్డును ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మంగళవారం ప్రధాని మోదీకి ప్రదానం చేశారు. రష్యాభారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల విస్తరణతో పాటు బలోపేతానికి మోదీ చేసిన కృషికి గుర్తింపుగా అత్యున్నత పురస్కారంతో గౌరవించినట్లు తెలిపారు. అయితే, రష్యా పురస్కారం ప్రకటించడంపై ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రష్యా ప్రభుత్వం ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్ పురస్కారం అందించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానన్నారు. ఈ సందర్భంగా రష్యా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అవార్డు 140కోట్ల మంది భారతీయులకు అంకితమిస్తున్నట్లు ట్వీట్ చేశారు. ఇక రష్యా పర్యటనలో మోదీ పుతిన్‌తో చర్చలు జరిపారు.ఈ చర్చలు ఫలప్రదమయ్యాయని మోదీ వెల్లడించారు. వాణిజ్యం, భద్రత, వ్యవసాయం, టెక్నాలజీ, ఆవిష్కరణలు తదితర రంగాలపై నిర్మాణాత్మక చర్చలు జరిపామని.. ప్రజల మధ్య నేరుగా సంబంధాల వృద్ధికి, అనుసంధానత పెంపుదలకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మాస్కోలోని ప్రఖ్యాత ఆటమ్ పెవిలియన్‌ను పుతిన్‌తో కలిసి సందర్శించినట్లు తెలిపారు. భారత్, రష్యా మధ్య సహకారానికి ఇంధన రంగం మూల స్తంభంలాంటిదని.. ఈ రంగంలో ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతం చేసుకునేందుకు మరింత ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. భావితరాలను దృష్టిలో పెట్టుకొని చూస్తే శాంతి ముఖ్యమని, యుద్ధాల ద్వారా శాంతి లభించదని స్పష్టం చేశారు. యుద్ధాల ద్వారా సమస్యలకు పరిష్కారాలు లభించవని.. బాంబులు, తుపాకీ మోతల మధ్య జరిగే చర్చలు ఫలించవన్నారు. చర్చల ద్వారా శాంతిస్థాపనకు ప్రయత్నించాలని సూచించారు. రష్యాఉక్రెయిన్ మధ్య గతకొంతకాలంగా యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టంలేదు

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్, హరీశ్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. 'కేసీఆర్, కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారు. మేం మీలా దొంగ దెబ్బ తీయడంలేదు.. మీలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేదు. కేసీఆర్.. ముందుంది ముసళ్ల పండగ.. మా ఎమ్మెల్యేలను నువ్వు గుంజుకున్నప్పుడు నీకు ప్రజాస్వామ్యం గుర్తు రాలేదా? బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూశారు. కాంగ్రెస్ పార్టీతో పెట్టుకుంటే నీకు పుట్టగతులు ఉండవని ఆనాడే చెప్పా. కేసీఆర్ ఇక నీకు రాజకీయ మనుగడ లేదు. చేతనైతే అభివృద్ధికి సహకరించు.. లేకపోతే ఫామ్ హౌస్ లోనే కూర్చో. నాలుగు రోజులుగా హరీష్, కేటీఆర్ ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు. తనదాకా వస్తే గాని వాళ్లకు నొప్పి తెలియలేదు. గ్రూప్స్, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని దొంగలు గూడుపుఠాణీ చేస్తున్నారు.

**దమ్ముంటే ఆమరణ దీక్ష చేయండి : రేవంత్**

కోచింగ్ సెంటర్ల మాఫియా పరీక్షలు వాయిదా వేయించాలని చూస్తోంది. వాళ్ల ధనదాహం కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం ధైర్యం చేస్తే.. ఎప్పుడు పార్టీ బలహీనపడితే.. అప్పుడు కేసీఆర్ విద్యార్థులను ముందుకు తీసుకొస్తారు. విద్యార్థుల శవాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. హరీష్, కేటీఆర్ కు సవాల్ విసురుతున్నా... పరీక్షల వాయిదా కోసం మీరు ఆమరణ దీక్షకు కూర్చోండి. పరీక్షలు వాయిదా వేసేవరకు ఆర్ట్స్ కాలేజ్ ముందు ఆమరణ దీక్ష చేయండి. పేదోళ్ల పిల్లల్ని రెచ్చగొట్టుడు కాదు.. మీ వాదన నిజమైతే వాళ్ల పక్షాన మీరు దీక్షకు దిగండి. మా ప్రభుత్వంలో నష్టం జరుగుతుందని నిజంగా మీరు అనుకుంటే.. బిల్లా రంగాలు ఆమరణ నిరాహార దీక్షకు దిగండి. పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం లేదు. నిరుద్యోగులు నష్టపోకూడదనేదే ప్రభుత్వ ఆలోచన. కేసీఆర్ కు బీఆరెస్ కు పుట్టగతులు ఉండవనే కుట్రలు చేస్తున్నారు.

**నీటి ప్రాజెక్టులపై రివ్యూ**

ఇవాళ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య సదుపాయాలపై సమీక్ష నిర్వహించాం. బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఆర్డీఎస్, పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించాం. నేను కార్యకర్తల్లో ఒక కార్యకర్తను... అందుకే ముఖ్య నాయకులను కలవాలని ఇక్కడికి వచ్చా. మిమ్మల్ని కలిస్తే నాకు వెయ్యేనుగుల బలం వస్తుంది. ఈ ప్రభుత్వం మీది.. మీ సూచనలు, సలహాలు ప్రభుత్వం పాటిస్తుంది. నాయకుల ఎన్నికలు ముగిశాయి... మీ కోసం కష్టపడే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటి వరకు మీరు నాయకుల కోసం కష్టపడ్డారు.




త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఆ ఎన్నికల్లో నాయకులు మీ కోసం కష్టపడి మిమ్మల్ని గెలిపిస్తారు. పార్టీకోసం కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నాయకులకు ఆదేశించా. పీసీసీ అధ్యక్షుడిగా మూడేళ్ళు పూర్తి చేసుకున్నా. నాకు అండగా నిలబడ్డ ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు'' అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి

- **ఎన్ హెచ్ ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి భేటీ**
- **వివిధ సమస్యలను వివరించిన అధికారులు**
- **హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను ప్రారంభించండి**
- **సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని పేర్కొన్నారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఉన్నతాధికారులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో మంగళవారం (జులై 9న) సమావేశం అయ్యారు. తెలంగాణలో ఎన్‌హెచ్‌ఏఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూసేకరణతో పాటు తలెత్తిన ఇబ్బందులను అధికారులు రేవంత్ రెడ్డికి వివరించారు. ఆ సమస్యల పరిష్కారానికి సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు ఈ కీలక భేటీలో పాల్గొంటారు. ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ సీఎంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారుల సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి, ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్ట్స్ మెంబర్ అనిల్ చౌదరి, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన తదితరులు పాల్గొన్నారు.

**ఆ పనులు మొదలుపెట్టండి**

హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని రేవంత్ రెడ్డి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని రేవంత్ సూచించారు. హైదరాబాద్ విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను అధికారుల దృష్టికి రేవంత్ తీసుకెళ్లారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డును చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయన్నారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధానించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు.

హైదరాబాద్ కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టి త్వరగా పూర్తి చేస్తే.. ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి మరింత సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. తెలంగాణలో రహదారుల నిర్మాణంపై ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీంను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా లేవనెత్తిన అంశాలు..**

1. మంచిర్యాల వరంగల్ ఖమ్మం విజయవాడ (ఎన్ హెచ్ 163జీ ) కారిడార్ నిర్మాణానికి భూముల అప్పగింత
2. ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల (ఎన్ హెచ్ 63 ) భూ సేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం
3. వరంగల్ కరీంనగర్ (ఎన్ హెచ్ 563 ) రహదారి నిర్మాణానికి చెరువు మట్టి, ప్లై యాష్ సేకరణ
4. ఎన్‌హెచ్ 44తో కాళ్లకల్ గుండ్లపోచంపల్లి రహదారి 6 వరుసల విస్తరణకు భూ సేకరణ
5. జాతీయ రహదారుల నిర్మాణంలో విద్యుత్ సంస్థలతో తలెత్తుతున్న సమస్యలకు పరిష్కారం
6. ఖమ్మం దేవరపల్లి, ఖమ్మం కోదాడ రహదారుల నిర్మాణంలో పోలీసుల భద్రత ఏర్పాటు




# నౌఖర్లు వస్తాయనే కాంగ్రెస్‌కు ఓటు

మొదటిపేజీ తరువాయి

రెండే డిమాండ్ చేస్తున్నారు.. ఒకటి ఉద్యోగాల సంఖ్య పెంచి నోటిఫికేషన్ తిరిగి ఇవ్వమంటున్నారు. రెండవది పరీక్షకు పరీక్షకు మధ్యలో గ్యాప్ ఉండేలా ఎక్సమ్ డేట్స్ ఇవ్వమని అడుగుతున్నారని తెలిపారు. విద్యార్థులు బయట ఆందోళనలు, దీక్షలు చేస్తున్నారు.. ఇళ్లలోనే కూర్చొని నిరాహారదీక్ష చేస్తున్నారు.. అలాంటి వారి మీద లాఠీచార్జీలు చేస్తున్నారు.. కొడుతున్నారు, ఇబ్బందులు పెడుతున్నారని ఈటల పేర్కొన్నారు. వారు అనుభవిస్తున్న నరకం చూస్తుంటే బాధ అనిపిస్తుందని అన్నారు. మొత్తం విద్యార్థి లోకానికి, నిరుద్యోగులకు ఈ ఆరు నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద అసహ్యం కలిగిందని ఈటల రాజేందర్ చెప్పారు. రేవంత్ రెడ్డి ఎన్ని మాటలు చెప్పారో దానికి విరుద్ధంగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగుల డిమాండ్లకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతును అందిస్తుంది.. వారు చేసే ఉద్యమాల్లో తాము ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు. బీజేవైఎం తెగించి ఆందోళన చేస్తుంది.. లాఠీచార్జి చేసిన, జైల్లో పెట్టిన వెనకడుగు వేయడం లేదు.. తాము కూడా వెంట ఉంటామని ఈటల తెలిపారు. ప్రభుత్వం పేషజాలకు పోకుండా వారి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. పీర్జాదిగూడలో హృదయ విధారక పరిస్థితి ఉందని ఈటల రాజేందర్ తెలిపారు. ఇప్పుడు ఇల్లు కట్టుకునే వాళ్ళు నెలకి 500 రూపాయల ఇన్స్టాల్మెంట్ కట్టి 100 గజాలు 200 గజాలు కొనుక్కున్నారని అన్నారు. వారికి మునిసిపల్, జీహెచ్ఎంసి పర్మిషన్ తో పాటుగా అన్ని రకాల అనుమతులు ఉండి ఇల్లు కట్టుకున్నారన్నారు. అంతా పూర్తయ్యాక ఇప్పుడు వారి ఇళ్ళను కూల్చివేయడం సరికాదు.. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపిత కూల్చివేతలు అని మండిపడ్డారు. పేదల జోలికి పోతే చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. పేదల జోలికి వస్తే ఊరుకునే పరిస్థితి లేదు.. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గులాంగిరి చేసిన అధికారులు జైలపాలయ్యారు అనే విషయాన్ని మరోసారి గుర్తు చేస్తున్నామని ఈటల తెలిపారు. పేదలకు ఇబ్బంది పెడితే వారి జేజమ్మతోనైనా కొట్లాడటానికి సిద్ధం అని అన్నారు.

# రాహుల్ గాంధీది ఆస్కార్ లెవెల్ యాక్టింగ్

- **నాటు నాటు పాట తర్వాత ఆయనకే అవార్డ్ దక్కాలి**
- **ఫిరాయింపులపై కాంగ్రెస్ రాష్ట్రానికో విధానమా?**
- **గోవా, కర్ణాటకలో తప్పుబడతారా?**
- **తెలంగాణలో చేర్చుకుంటారా?**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎమ్మెల్యేల కొనుగోలుపై రాహుల్‌గాంధీ ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని ఆయన విమర్శించారు. ఒకవైపు కర్ణాటకలో, గోవాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల కొనుగోలుపై బీజేపీని తప్పుపడుతున్న రాహుల్‌గాంధీ.. తెలంగాణలో కాంగ్రెస్.. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తుంటే ఎందుకు సమర్థిస్తున్నారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ కపటత్వాన్ని బయటపెట్టడం ద్వారా ఆ పార్టీపై ఒత్తిడి తెస్తామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాహుల్‌గాంధీ ఆస్కార్ లెవల్‌లో నటిస్తున్నాడని, 'నాటునాటు' పాట తర్వాత రాహుల్‌గాంధీకే ఆస్కార్ అవార్డు దక్కాలని ఆయన ఎద్దేవా చేశారు. తనను తాను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేదిగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. తమ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరినప్పుడు బాధిత కార్డును ప్లే చేస్తోందని, కానీ బీజేపీ చేసిన పనే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు.

'నేను కాంగ్రెస్ నాయకత్వాన్ని, ఏఐసీసీని ఒక విషయం అడగాలనుకుంటున్నా. మీకు ఏదైనా జరిగితే దాన్ని అన్యాయం అంటారు. అలాంటప్పుడు మీరు అదే అన్యాయం చేసి ఎలా సమర్థించుకుంటారు..?' అని కేటీఆర్ ప్రశ్నించారు. 'ఒకవైపు మీరు రాజ్యాంగం గొప్పతనం గురించి మాట్లాతారు. మరోవైపు అదే రాజ్యాంగాన్ని అవమానిస్తారు. మీరు చెప్పేది మీరే ఆచరించకపోతే ఎలా..?' అని ఆయన నిలదీశారు.

1కాంగ్రెస్ పార్టీని తాము ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టేది లేదని కేటీఆర్ శపథం చేశారు. కాంగ్రెస్ పార్టీ బండారాన్ని ఢిల్లీలో బట్టబయలు చేస్తామని చెప్పారు. న్యాయం కోసం ఢిల్లీలో అన్ని రాజ్యాంగబద్ధ సంస్థలను కలుస్తామన్నారు. రేవంత్‌రెడ్డి తన ప్రభుత్వాన్ని పూర్తి కాలం నడపాలని, ముఖ్యంగా ఆయన పరిపాలనపైనే దృష్టి పెట్టాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. 2004లో తాము కాంగ్రెస్‌తో కలిస్తే మా పార్టీని చీల్చేశారని, మళ్లీ అలాంటి తప్పును రిపీట్ కానీయదల్చుకోలేదని చెప్పారు.



# సిరాజ్ కు భారీ నజరానా

- **నగరంలో ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగం**
- **ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాదీ, టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు తెలంగాణ ప్రభుత్వం నజరానా ప్రకటించింది. క్రికెటర్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అంతర్జాతీయ క్రికెట్ భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్‌ను సీఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాధించాడని సీఎం ప్రశంసించారు. సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉద్యోగం, ఇంటి స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో లేదా చుట్టుపక్కల ప్రాంతాల్లో అందుకు అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇటీవల, వెస్టిండిస్అమెరికా వేదికగా జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌ను భారత జట్టు గెలుపొందిన విషయం తెలిసిందే. ఆ తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. కాగా, బీసీసీఐ నుంచి రూ.125 కోట్ల నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే. సిరాజ్ సహా 15 మంది ఆటగాళ్లలో ఒక్కొక్కరికి రూ.5 కోట్లు పారితోషకం అందనున్నది.








# చట్నీలో ఎలుక స్విమ్మింగ్

- **సుల్తాన్ పూర్ జేఎన్టీయూలో ఘటన**
- **ఆందోళనలో విద్యార్థి లోకం**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఇదివరకు హాస్టళ్లలో ఉండాలంటే పిల్లలు ఇబ్బంది పడేవారు. కానీ, ఇటీవల వెలుగులోకి వస్తున్న ఘటనలు చూస్తోంటే హాస్టల్ అన్న ఆలోచన వస్తేనే భయపడేలా తయారయ్యింది పరిస్థితి. హాస్టల్ ఫుడ్ లో పురుగులు రావటం అది తిని పిల్లలు ఆసుపత్రి పాలవుతున్న ఘటనలు వరుసగా జరగటమే ఇందుకు కారణం. తాజాగా సుల్తాన్పూర్ లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్ హాస్టల్ లో చట్నీ సాంబార్ లో ఎలుకలు ప్రత్యక్షమవటం కలకలం రేపింది.

చట్నీతో ఎలుక ఈత కొడుతూ కనిపించటంతో స్టూడెంట్స్ అవాక్కయ్యారు.ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. వారం రోజుల క్రితమే ఫుడ్ క్రాంట్రాక్టర్ మార్చాలని ఆందోళనకు దిగారు విద్యార్థులు.కాంట్రాక్టర్ ను మారుస్తామని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చినప్పటికీ తీరు మారకపోవడంతో స్టూడెంట్స్ ఆందోళన చెందుతున్నారు.

కాగా, ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ స్పందించారు. సిబ్బంది నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని, చట్నీ పాత్రపై మూత పెట్టకపోవడంతో అందులో ఎలుక పడిందని వివరణ ఇచ్చారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు

## విచారణ చేపట్టి నివేదిక ఇవ్వండి

ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై తక్షణం విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవో, ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్న మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల హాస్టళ్లు, క్యాంటీన్‌లలో తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆహార భద్రతా నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు బేకరీలు, హాస్టళ్లు, క్యాంటీన్లలో తరచూ తనిఖీలు చేయాలన్నారు.

**కాంట్రాక్టర్‌పై కలెక్టర్ ఆగ్రహం**

మంత్రి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి క్యాంపస్‌కు వెళ్లారు. అక్కడ వంట గదిని పరిశీలించగా, అపరిశుభ్రంగా ఉండటంతో కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మెస్ కాంట్రాక్టర్‌ను మార్చి కొత్త వారిని చేర్చుకోవాలని ఆదేశించారు. అంతకు ముందు విద్యార్థులను అడిగి వివరాలు తీసుకున్నారు. ప్రతిరోజు ఆహారంలో ఏదో ఒకటి వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని వడ్డించాలని అదనపు కలెక్టర్ సిబ్బందికి సూచించారు.



## ఏబీవీపీతో అలుపెరుగని ఉద్యమాలు అంతులేని పోరాటాలు

- **శంషాబాద్ విభాగ్ సంఘటన పృధ్విరాజ్**

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**అఖిల భారత విద్యార్థి పరిషత్ తో విద్యార్థుల బాగుకోసం అలుపెరుగని ఉద్యమాలు , అంతులేని పోరాటాలు చేస్తూ సమస్యలను పరిష్కారం దిశగా అడుగులేస్తున్నామని శంషాబాద్ విభాగ్ సంఘటన మంత్రి పృధ్విరాజ్ పేర్కొన్నారు. యాచారం మండలంలోని మాల్ పట్టణంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విద్యార్థులతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. భరతమాత, స్వామి వివేకానంద చిత్ర పటాలకు పూలమాలలు వేసి, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ . విద్యార్థుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం అలుపెరుగని ఉద్యమాలు, అంతులేని పోరాటాలు చేస్తూ విద్యార్థులకు, సమాజానికి అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యవర్గ సభ్యులు దొంతగోని శివకృష్ణ, మహానగర కార్యవర్గ సభ్యులు సందీప్, అర్జున్, వంశీ , రాఘవ్, సిద్ధు, గణేష్ ,శివ, నరేందర్ గౌడ్ , ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

- **అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం**
- **జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ 21పరిధిలో అక్రమ నిర్మాణాలను మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. సర్కిల్‌లోని మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయని అధికారులకు ఫిర్యాదులు అందడంతో అయ్యప్ప సొసైటీలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు.పిల్లర్లను తొలగించటంతో పాటు స్లాబ్‌లను నేలమట్టం చేశారు. కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో పెద్ద ఎత్తున యంత్రాలతో తెల్లవారు జాము నుంచే అక్రమ కట్టడాలను పూర్తి స్థాయిలో కూల్చివేశారు. అనుమతుల్లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా కూల్చివేతలు తథ్యమని అధికారులు స్పష్టం చేశారు. గడచిన వారం రోజులుగా అయ్యప్ప సొసైటీలో ఈ కూల్చివేతలు కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని నిర్మాణాలు ప్రాథమిక దశలో ఉన్నప్పుడే వాటిని కూల్చివేస్తున్నామని, ఏండ్ల తరబడి ఇక్కడ అక్రమ కట్టడాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని,వాటిపై అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించటంతో అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అధికారులు తెలిపారు. ఖానామెట్ లో సర్వే ఆఫ్ ఇండియాలో ఇండియాలో ఓపెన్ ప్లాట్,అయ్యప్ప సొసైటీలో పలు ప్లాట్ నంబర్ లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.ఇకపై ఎటువంటి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని,కూల్చి వేతల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. నిబంధనకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని, అక్రమంగా నిబంధనలకు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



## పిర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత కూల్చివేతలు

- **కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులు ధ్వంసం.**
- **బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోగానే తప్పులు కనిపిస్తున్నాయా**
- **కాంగ్రెస్ కార్పోరేటర్లను ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు**

**మేడిపల్లి,విశాలభారతి:**పార్టీ మారలేదని మాపై కోపంతో పేదల ఇండ్లను కక్ష్య పూరితంగా కూల్చడం ఎంతవరకు సబబని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ప్రశ్నించారు. పీర్జాదిగూడ బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు బండారి రవీందర్ ఆద్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ పాలకవర్గం ఏర్పడి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు గడుస్తుందని ఏనాడు సీలింగ్ భూమి అనని కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లగానే అన్ని మారుతాయా అని ప్రశ్నించారు.ఆ స్థల భూస్వామి,ప్లాట్లు చేసి అమ్మింది ఇద్దరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని అమ్మిన వారే నేడు అది సీలింగ్ ల్యాండ్ అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే అనిపిస్తుందని అన్నారు. కార్పొరేటర్లమందరం కలిసిమెలిసి అందరి ఐక్యమత్యంతో పీర్జాదిగూడ నగరాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ తీర్చిదిద్దిన మనం అడ్డదారిన మేయర్ పీఠం కోసం పావులు కదపడం మీకు తగునా అని అన్నారు. మేయర్ కావాలని అమర్ సింగ్ పగటి కలలు కంటు డబ్బు ఉంటే ఎదైనా చేయవచ్చనే భావంతో ఉన్నాడని ఆయనకి కనీసం వాళ్ల డివిజన్ ప్రజలను గుర్తుపడుతాడా,మామ ఎత్తు జిత్తులతో మేయర్ కావచ్చనే ఊహాగానాలలో ఉన్నాడను తెలిపారు. వ్యక్తిగత తగాదాలు ఉంటె వ్యక్తిగతంగానే గా చూసుకోవాలి కానీ ప్రజల ఆస్తుల జోలికి పోవడం సిగ్గుచేటని ఇది రాజకీయ వ్యభిచారంతో సమానమన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని,వాళ్లకు కూల్చడమే తప్పా నిర్మించడం తెలియదని వాపోయారు. ఇప్పటికైనా భవిష్యత్తులో అందరం కలిసిమెలిసి పార్టీలకు అతీతంగా పీర్జాదిగూడ నగర ప్రజలకు మెరుగైన పాలన అందించే విదంగా ఉందామని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య,హరిశంకర్ రెడ్డి,మదుసూదన్ రెడ్డి,అనంత రెడ్డి,బచ్చ రాజు,కొల్తూరి మహేష్,బీఆర్ఎస్ పార్టీ నగర ప్రదాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,మనోరంజన్ రెడ్డి,మహిళ అధ్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా శివ

- **నియామక పత్రం అందించిన కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, విశాలభారతి:**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఆశీల శివ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆశీల శివకు నియామక పత్రాన్ని మంగళవారం ఆయన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆశీల శివ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను గుర్తుంచుకొని ఒక సైనికుడిలా పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ,పథకాలను ప్రజలకి వివరించి, పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు.తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ కి,పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.





# ఘనంగా సీత్లా పండుగ వేడుకలు

- **ప్రకృతిని పూజించే పండుగ సీత్లా...**
- **తండాలలో అంగరంగ వైభవంగా శ్రీ సీత్లా భవాని వేడుకలు.**
- **లంబాడీల తొలి పండుగ సీత్లా.**





**మహబూబాబాద్, విశాలభారతి:**మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం శ్రీ సీత్లా భవాని వేడుకలు ఘనంగా గిరిజనులు జరుపుకున్నారు. అందులో భాగంగా కురవి మండలం బంచరాయి తండ గ్రామ వాసులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తండ పెద్దమనిషి మాజీ సర్పంచ్ పున్నం నాయక్ తండాల నాయకులు మాట్లాడుతూ..... ప్రతి ఏటా పేద్దపుషాల కార్తీలో జరుపుకోవాడం ఆనవాయితీ అని అన్నారు. గిరిజనుల సాంప్రదాయం ప్రకారంగా తొలకరి విత్తనాలు వేసి తర్వాత సీత్లా భవాని పండుగ జరుపుకుంటారు.సీత్లా భవాని గిరిజనులు అమితంగా ఆరాధిస్తారు. వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని పూజిస్తారు. సీత్లా భవాని పండుగలు భాగంగా గొర్రెలను మేకలను సీత్లా భవానికి సమర్పిస్తారు. ఆ తర్వాత నవధాన్యాలను శ పశువుల మీద చల్లి దాటిస్తారు. పంటలు పుష్కలంగా పండాలని పశువు సంపద పెరగాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ఆ ఏడుగురు అక్క చెల్లెల్ని పూజిస్తారు. గిరిజన లంబాడీల యొక్క మొదటి సాంప్రదాయ పండుగ సీత్లా ఈ సీత్లా పండుగ రోజు తండా పొలిమేర సరిహద్దులలో సీత్లా భవానీతో పాటు మేరామా, తుల్జా, కేంకాళీ, హింగళ, ద్వాలంగర్, మంత్రాళ్ అనే ఏడు దేవతలు అయిన అమ్మవార్లను ప్రతిష్టించి వారి యొక్క తమ్ముడు అయిన లుంకడియా ను అమ్మవారు ఎదురుగా ప్రతిష్టించి ఆ తరువార బెల్లంతో తయారు చేసిన తీయన్నం లాప్సి తో పాటు ఉడకబెట్టిన సవధాన్యాలను వాటితో పాటు వ్యవసాయ భూములలో పండించిన ఉల్లిగడ్డ పచ్చిమిర్చి ఎండుమిచ్చి తదితర నిత్యావసర వస్తువులను తీసుకువచ్చి గిరిజన లంబాడి సోదరీమణులు తమ సాంప్రదాయమైన దుస్తులు అయిన పులియా గోన్ను ధరించి ఇత్తడి పళ్లెంలో సాంప్రదాయ పద్ధతిలో తీసుకొచ్చి అమ్మవార్ల ముందు సమర్పిస్తారు. అక్కడ తండాకు సంబంధించిన పెద్దమనిషి పూజారిగా ఉండి ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ పండుగ తంతు ముగిసేంత వరకు పచ్చి మంచినీళ్లు ముట్టకుండా అమ్మవార్లకు ఉపవాసం ఉంటాడు. తరువాత తండవాసులు తీసుకొచ్చిన కొళ్లను మేకలను పొట్టేళ్లను అమ్మవార్లకు బలిచ్చి వాటి యొక్క రక్తాన్ని పట్టి అమ్మవార్లకు మరియు లుంకడియా కు అభిషేకం చేసి రక్తాన్ని నైవేద్యంలో కలిపి బలిచ్చిన పొట్టేళ్ల యొక్క పేగులను అమ్మవారు మరియు లుంకడియా మధ్య పరిచి తండకు చెందిన పశువులను వాటి పైనుండి దాటించి ఆ సమయంలో కోళ్లను బలిచ్చి పశువులపై పడేస్తారు. వాటి పైనుండి పశువులను దాటించి తిరిగి తండకు తోలుకెళ్తారు. దీనినే దాటుడు పండుగ అని కూడా అంటారు. ఆ తర్వాత బలి ఇచ్చిన మాంసాన్ని వండి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించిన తర్వాత లాప్సి నవధాన్యాలను ఆ నైవేద్యాన్ని దండావాసులు తీసుకువెళ్లి తమ పంట పొలాల్లో చల్లుతారు. ఈ విధంగా తండకు చెందిన పశువు సంపద సంవత్సరం మొత్తం రోగాల బారిన పడకుండా ఉండడంతో పాటు తండలో ఉన్నటువంటి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ సంవత్సరం ప్రారంభంలో వచ్చే మొదటి పండుగ కనుక వేసే పంటలు రోగాల బారిన పడకుండా అధిక దిగుబడి రావాలని అమ్మవార్లను కోరుకుంటారు. దీనిని సీత్లా పండుగ అంటారు. ఈ విధంగా సాంప్రదాయ పద్ధతిలో గిరిజన లంబాడీలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ పండుగను తండాలతో పాటు వివిధ పట్టణాలు నగరాల్లో ఉండే గిరిజన లంబాడీలు కూడా సీత్లా పండుగను అందరంగా వైభవంగా జరుపుకుంటారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్నం, రామారావు, కృష్ణ, సీతారాం, మాలు, సూర్య, తెజ్యా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు గుడ్ న్యూస్

**- రెండ్రోజుల్లో రుణమాఫీపై మార్గదర్శకాలు**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతులకు రుణమాఫీ చేసే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఆగస్టు 15వ తేదీలోపు రైతులకు 2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగా.. ఈమేరకు కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. కాగా.. ఇప్పుడు రైతు రుణమాఫీ అమలు కోసం అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేసేపనిలో నిమగ్నమాయ్యిరి. ఈ నేపథ్యంలోనే.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రెండు రోజుల్లోనే పంట రుణమాఫీపై మార్గదర్శకాలు విడుదల చేస్తామని ప్రకటించారు. మార్గదర్శకాలు ప్రకటించిన వెంటనే వాటికి అనుగుణంగా అర్హుల జాబితా సిద్ధం చేయటం.. లబ్దిదారులందరి రుణాలు మాఫీ చేయటం రోజుల వ్యవధిలోనే జరిగిపోనుంది.అయితే.. తెలంగాణలోని రైతులందరికీ 2 లక్షలలోపు ఉన్న పంట రుణాలన్నింటినీ ఆగస్టు 15 లోపు మాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి జోరుగా ప్రచారం చేశారు. ప్రచారానికి వెళ్లిన ప్రాంతానికి ప్రసిద్ధి చెందిన దేవుళ్లపై కూడా ప్రమాణాలు చేశారు. కాగా.. ఆయన ఇచ్చిన మాట మేరకు.. కసరత్తు ప్రారంభించారు కూడా. అయితే.. ఈ రుణాల మాఫీపై మంత్రివర్గంతో సమావేశం నిర్వహించి.. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు కట్ ఆఫ్ తేదీగా నిర్ణయించారు.మరోవైపు.. రుణమాఫీ పథకం అమలు కోసం సుమారు 31 వేల కోట్లు అవసరమవుతాయని కేబినెట్ ప్రాథమికంగా అంచనా వేసింది. కాగా.. ఈ నిధుల సమీకరణ కూడా ప్రభుత్వం ఇప్పటికే మొదలుపెట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.



## నూతన ఆవిష్కరణలకు జిల్లా వేదిక కావాలి

- **ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలి**
- **జిల్లా కలెక్టర్ శశాంక**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**ఆదిభట్ల మున్సిపాలిటీలోనూ కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా అధికారులతో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ శశాంక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ ప్రదర్శించే నూతన ఆవిష్కరణల కోసం ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు.విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలలతో పాటు, గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని, ఆగస్టు 15వ తేదీ స్వాతంత్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారన్నారు. ఆసక్తి గల వారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. పేరు, వయస్సు ఫొటో, వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరుతో వివరాలతో ఆగస్టు 3వ తేదీ లోపు పంపించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ , డిఆర్ఓ సంగీత, పిడి డీఆర్డీఏ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, డిస్ట్రిక్ ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ శ్రీ కొబ్బన్న వాసు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# ముజీబ్ కి ఆత్మీయ సన్మాన సభ

**హైదరాబాద్, విశాలభారతి :**టీఎన్జీవోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యునియన్ కేంద్ర సంఘ నూతన అధ్యక్షులు మారం జగదీశ్వర్, నూతన ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం హుస్సేని( ముజీబ్) కి ఆత్మీయ సన్మాన సభ వేడుకలను పొట్టి శ్రీరాములు తెలుగు లలిత కళా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం,హాజరై ప్రసంగించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షుడు ఏల్లూరి శ్రీనివాసరావు, హైదరాబాద్ సిటీ, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ జిల్లా,వరంగల్ జిల్లా, నిజామాబాద్ జిల్లా, హనుమకొండ జిల్లా, కామారెడ్డి జిల్లా, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, కేంద్ర సంఘ సభ్యులు, వివిధ యూనిట్, అధ్యక్షులు, కార్యదర్శిలు, ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అతిథులకు, ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జ్ఞాపికలు అందజేసి, సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు.



## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**చిట్యాల, విశాలభారతి:** పట్టణంలోని జడ్పీ హైస్కూల్ లోని పలువురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా వారికి ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వై రాధిక చందూర్, పి కవిత వనిపాకల, వీ రవీందర్ కొత్తపల్లి, పి వనజ బొల్లెపల్లి, కే. శ్రీవిద్య అన్నెపర్తి, రేవతి చిట్యాల మండలం, లకి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా హెచ్ఎం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఇన్ని రోజులు మాతో కలిసి పనిచేసి బదిలీ అవుతుండడం బాధగా ఉందని కానీ ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణమని అన్నారు. అనంతరం బదిలీ అయిన టీచర్లు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడ పనిచేసి అనుభూతులనీ వదిలి వెళ్ళడం బాధగా ఉందని ఉన్నన్ని రోజులు అందరం కలిసి మెలిసి పనిచేశామని విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను వదిలి వెళ్ళడం బాధగా ఉన్న ఉద్యోగరీత్యా బదిలీ తప్పనిసరి అని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత విద్యావంతులు కావాలని సూచించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల స్థానంలో కే. శ్రీనివాస్, సిహెచ్. శ్రీనివాస్, ఎండి. సాదిక్, సిహెచ్. ప్రసన్న, ఏ. కవిత, ఎం. జానకి, సిహెచ్. శంకరయ్య, లు వివిధ మండలాల నుండి చిట్యాల జడ్పీ హైస్కూల్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా వారికి ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.



## పినపాక కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

- నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం పొదెం
- మండల అధ్యక్షులు రామనాథం

**భద్రాద్రి, విశాలభారతి:** జిల్లా డిసిసి అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో బయ్యారం క్రాస్ రోడ్ లో విజయోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి జై పొదెం వీరన్న నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి క్రాస్ రోడ్ జంక్షన్ లో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రామనాథం మాట్లాడుతూ నీతికి నిజాయితీకి కట్టుకున్న విలువలకు నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం పొదెం వీరయ్య అని కొనియాడారు. అడవి తల్లి బిడ్డగా పేరున్న వీరన్న, ఏజెన్సీలో నెలకొన్న పోడు భూముల వివాదాలు సమర్థవంతంగా పరిష్కరిస్తారనే నమ్మకంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ జక్కా వెంకటేశ్వర్లు,మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ మదర్ సాహెబ్, ఎస్టీ సెల్ నాయకులు కొమరం రమేష్,గిద్దె వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## జూలై 10న కార్మికుల కోరికల దినాన్ని పాటించండి

- సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు పిలుపు

**మణుగూరు, విశాలభారతి:** జులై 10న కార్మికుల కోరికల దినాన్ని పాటించాలని సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి, గత పదేళ్లుగా సాగించిన సంస్కరణలు ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్లీ ఉవ్విళ్ళు ఊరుతున్నది అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గు బ్లేకులు వేలానికి పూనుకుంది, ఈపీఎఫ్ సకాలంలో చెల్లించాలని యజమానులకు వేధించి జరిమానాలను భారీగా తగ్గించింది అని తెలిపారు. కార్పొరేటు మతోన్మాదులను ప్రసన్నం చేసుకొని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉందనీ, కేంద్ర బిజెపి విధానాలు నివారించి కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా పోరాటాలను ఉద్ధృతం చేయాలని సిఐటి అఖిలభారత కమిటీ నిర్ణయించిందనీ వారు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పల్లపు నాగేశ్వరరావు, దుర్గారావు, రవి, అమాలి నాయకులు సుధాకర్, శీను, సాంబయ్య రెడ్డి, మల్టీపర్పస్ వర్కర్లు రవి, స్వరూప, వెంకటేశ్వర్లు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు రమణ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

- మిక్కిలినేని శ్రీనివాస్ రావు

**సూర్యాపేట, విశాలభారతి** జర్నలిస్టు రమణ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని టియుడబ్ల్యూజే ఐజేయు స్టేట్ కౌన్సిల్ సభ్యులు , ఆంధ్రజ్యోతి జిల్లా స్టాపర్ మిక్కిలినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సూర్యాపేట మండలం కేటి అన్నారం గ్రామంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చలసాని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూ.23,000 వేలు ఆర్థిక సాయం రమణ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిజం విలువలకు కట్టుబడి ఉన్న రమణ ఎంతోమందికి ఆదర్శం అన్నారు. పేదరికంలో ఉన్న నీతి నిజాయితీలతో కూడిన జీవితాన్ని గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరెడ్డి అలివేలు భీమ్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్ ,ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్, కార్యదర్శి ఏబీఎన్ మల్లేష్, కోశాధికారి గుడిపూడి రామకృష్ణ, సుంకరబోయిన వెంకన్న యాదవ్, జానపాటి శంకర్ యాదవ్, ఉయ్యాల నరసయ్య, వేణుమాధవ్, కాటం గౌడ్ తదితరులు ఉన్నారు.

# బురదతో విద్యార్థుల అవస్థలు

- విద్యాశాఖ అధికారి జర దేకో




**మణుగూరు, విశాలభారతి :** మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ నాయుడుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాఠశాల ఆవరణలో చెరువులా తలపిస్తూ మురుగు నీటితో విలయతాండవం చేస్తోంది.ఆ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని,విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.ఆ పాఠశాల పూర్తిగా లోతట్టులో ఉండడంతో చిన్నపాటి వర్షానికి పాఠశాల ఆవరణ అంతా మురుగునీరు చేరడంతో ఆ నీటిలో దోమలు వృద్ధిచెంది విద్యార్థులకు విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది.విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. లోతట్టుగా ఉన్న పాఠశాల ఆవరణలో కనీసం గ్రావెల్ కూడా పోయకపోవడం దారుణమని పలువురు ఆరోపిస్తున్నారు. అమ్మబడి కార్యక్రమాలో భాగంగా లక్షల రూపాయలు పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ పాఠశాల అభివృద్ధికి నోచుకోకపోవడం దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.మరుగుదొడ్డి చుట్టూ మురుగునీరు నిలిచి ఉండడంతో అదే నీటిలో విద్యార్థులు తిరుగుతున్న సంఘటనలు ఉన్నాయి. మురుగు నీటితో పాములు,తేళ్ళు విషపు పురుగులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయాలంటే నానా అవస్థలు పడక తప్పడం లేదు.మణుగూరు మున్సిపాలిటీ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన డ్రైనేజీ మురుగునీరు అలాగే చుట్టుప్రక్కల ఇళ్లల్లో నీరు పాఠశాల ఆవరణలోకి రావడంతో పాఠశాల అంతా అస్తవ్యస్తంగా ఉంటుంది.ప్రతి సంవత్సరం కూడా ఇలాగే జరుగుతుందని,సంబంధిత అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.



## ఆగని నల్ల మట్టి అక్రమ దందా

**పాలకీడు, విశాలభారతి**: నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ ఉర చెరువు సారవంతమైన నల్ల మట్టిని ఇటుక బట్టీల యాజమాన్యం అక్రమంగా తరలించుకొని పోతుంటే నీటిపారుదల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పొలాలకు తోలుకోవలసిన సారవంతమైన నల్ల మట్టిని ఇటుక బట్టీల యాజమాన్యం అక్రమంగా తరలిస్తున్నారని నీటిపారుదల శాఖ డిఇ అమరందర్ రెడ్డి కి ఫిర్యాదు చేయగా ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారని రైతులు తెలిపారు. అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇటుక బట్టీల యాజమాన్యం అడ్డు అదుపు లేకుండా వేలాది ట్రక్కుల నల్ల మట్టిని డంపింగ్ చేస్తున్నారని రైతులు విచారం వ్యక్తం చేశారు. ఇటుక బట్టీల యాజమాన్యం అధికారులు, రాజకీయ నాయకులకు ముడుపులు ముట్టజెప్పి వారి అండదండలతోనే నల్ల మట్టి అక్రమ దందా సాగిస్తున్నారని రైతులుఆరోపిస్తున్నారు. నల్ల మట్టి అక్రమ దందాకు సహకరిస్తున్న అధికారులు, నాయకులపై చర్యలు తీసుకోవాలని రైతులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**ఆర్మూర్, విశాల భారతి**నందిపేట్ మండల కేంద్రంలోని రాజ్ నగర్ లో గల అమ్మ ఆదర్శ పాఠశాలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వద్ద ఉన్న రోడ్డును బాగు చేయాలని కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీ ఓ కిరణ్, గ్రామ కార్యదర్శి ఇసా పల్లి నవీన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## జాతి ఐకమత్యాన్ని చాటి చెప్పిన బంజారాలు

- తెలంగాణలో ఒకేరోజు సీత్లా పండుగ జరుపుకున్న గిరిజనులు
- రాష్ట్ర బంజారా ప్రజలందరికీ కృతజ్ఞతలు
- లంబాడి ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్



**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ లంబాడి ఐక్యవేదిక ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జాతీ ఐక్యతను ఇంత గొప్పగా చాటి చెప్పినందుకు గాను, గిరిజనుల కట్టుబొట్టు వేషధారణ ,ఆచార్య వ్యవహారాలు ,సంస్కృతి ,సాంప్రదాయాలకు అతి పవిత్రంగా ప్రకృతిని పూజించడం ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అలాగే శీతల పండుగ సందర్భంలో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తుంది. ప్రతి సంవత్సరం పెద్ద పూసాల కార్తీక మాసం మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా శీతల పండుగను జరుపుకోవడం. ఆనవాయితీ ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరుపుకోవాలని గత ఐదు సంవత్సరాలుగా వివిధ గిరిజన సంఘాలు మత పెద్దలు, విద్యావంతులు వివిధ ప్రచారకర్తలు ప్రచారం నిర్వహిస్తుంటే ఈ సంవత్సరంలో 90% గిరిజన బంజారా లు ఒకేరోజు శీతల నిర్వహించుకోవడం జరిగింది అని అన్నారు. శీతల పండుగ విధానం పూర్వసు కార్తిలో మొదటి లేదా రెండో మంగళవారం జరుపుకునే ఈ పండుగను గిరిజన లంబాడా ఇండ్లలో కాకుండా తండా సమీపంలో ఒక ప్రత్యేక మందిరాన్ని ఏర్పాటు చేస్తారు.ఈ మందిరంలో ఏడుగురు దేవతామూర్తుల విగ్రహాలను ఎదురుగా లుంకీడియా విగ్రహం ఏడుగురు దేవతల వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తారు.

## కాటం యాదమ్మకి ఎమ్మెల్యే నివాళులు



**చిట్యాల, విశాలభారతి:** పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకన్న తల్లి కాటం యాదమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం యాదమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాటం వెంకన్నని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మి నరసింహ, ఎన్నారై అమరేందర్ రెడ్డి, నాయకులు చిన మల్లయ్య, అద్దెల నర్సిరెడ్డి,నర్రా మోహన్ రెడ్డి, ఆవుల యాదయ్య,అంతటి నరసింహ, దేశబోయిన మల్లమ్మ, ఏర్పుల పరమేశ్ గోలి గణేష్, కాతం సత్తయ్య, తదితరులున్నారు.

### పేటలో ఆలయ

## భూముల కౌలు బహిరంగ వేలం

**సూర్యాపేట, విశాలభారతి** శ్రీ విశ్వనాధ స్వామి దేవాలయము సూర్యాపేటకు చెందిన భూములు సూర్యాపేట రెవిన్యూ సీతారామపురం పరిసరాలలో సర్వే నంబర్ 587 లో 204, సర్వే నంబర్ 588 లో 0 33 (తరి) గుంటలు 2024 25, 2025 26 రెండు సంవత్సరములకు గాను ఈ నెల 11న గురువారం ఉదయం 1030 లకు ఆలయ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఏం.పీ లక్ష్మణ్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినారు. ఆసక్తి వున్నవారు 10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్న వలసినదిగా తెలియజేయడం జరిగింది. వివరములకు కార్యనిర్వాహణాధికారి సెల్: 9849474038 ను సంప్రదించాలని తెలిపారు.



## మంత్రి లోకేష్ ను కలిసిన దివాకర్ గౌడ్

**కల్వకుర్తి, విశాలభారతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో యువ నాయకుడు బోల్గం దివాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు దివాకర్ గౌడ్ చెప్పారు.



## శాంతి మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి

**నడిగూడెం, విశాలభారతి:** కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను శాంతి మార్గంలో పరిష్కారం చేసుకోవాలని కోదాడ జడ్జి యన్. శ్యామసుందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బృందావనపురం గ్రామంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వ్యవసాయ చట్టాలపై పూర్తి అవగాహన కల్పించేందు ఈ న్యాయ సదస్సులు ఉపయోగపడతాయన్నారు. ప్రజలు ఏ వస్తువులు కొనుగోలు చేసిన తప్పకుండా రసీదు స్వీకరించాలని తెలిపారు. సత్వర న్యాయాలకై లోక్ అదాలత్ లను ఉపయోగించుకోవాలన్నారు. న్యాయం దృష్టిలో అందరూ సమానులే అని న్యాయానికి గొప్ప, బీద తేడాలు లేవని అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉచితంగా న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమమాలిని, ఎస్ ఐ జి అజయ్ కుమార్, బార్ అసోసియేషన్ సీనియర్ నాయకులు చింతకుంట్ల రామిరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్టా నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి రత్నయ్య, గ్రామానికి చెందిన న్యాయవాది కొండ భీమయ్య గౌడ్, న్యాయవాదులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## 800 గ్రాముల ఎండు గంజాయి పట్టివేత

**ఆర్మూర్, విశాల భారతి** 800 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే. స్టీఫెన్ సన్ తెలిపారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం ఆర్మూర్ ప్రాంతంలోని ఓ రెస్టారెంట్ దగ్గర అక్రమంగా ఎండు గంజాయిని విక్రయిస్తున్నారని విశ్వాసనియ సమాచార మేరకు ఆర్మూర్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారులు దాడి చేసి మహమ్మద్ వహీద్ అలీ అనే నిందితుడిని పట్టుకొని అతని వద్ద గల 800 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అమ్ముతున్న వ్యక్తిని విచారించగా ఒక కేజీ ఎండు గంజాయి తీసుకువచ్చి 200 గ్రాములు ఎండు గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. 800 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను తాసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే ధర్మేందర్, సందీప్, వికాస్ గౌడ్, నరేష్, సాయిబాబా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో ఏకరూప దుస్తులు పంపిణీ



**ధర్పల్లి విశాల భారతి,:**ధర్పల్లి ఆదర్శ పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పేరెంట్ టీచర్ కమిటీ సభ్యులు, ఏఏపిసి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేంద్ర సాహెబ్,ఉపాధ్యాయు లు, రాధిక , కవిత మరి పిటిఏ కమిటీ సభ్యులు చెలిమెల శ్రీనివాస్ , విద్యార్థులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులు ప్రజల పక్షాన కలంతో గర్జించాలి

- ప్రజాస్వామ్యంలో హక్కుల పరిరక్షణ కోసం వార్తలు ప్రచురించాలి
- ప్రజలను చైతన్యం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**వనపర్తి, విశాల భారతి:** ప్రజాస్వామ్యంలో పత్రిక రంగం చాలా కీలకమైదని, జర్నలిస్టు వాస్తవిక కథనాలు ప్రజల పక్షాన కలంతో గర్జిస్తే ప్రభుత్వాలే తలకిందులైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, ప్రజా సమస్యలను వెలికి తీసిన ప్రతి జర్నలిస్టుకు భవిష్యత్తు ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా మంగళవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో టియుడబ్ల్యూజే (ఐ జే యు) జిల్లా, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభను నిర్వహించారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు ) ప్రధాన కార్యదర్శి మాధవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ.. మొదటి జర్నలిస్టుగా ప్రస్థానంలో నిరుపేద విద్యార్థులకు విద్యను బోధిస్తూ ప్రయోజకులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుండగా , ఓ దినపత్రికలో పేద విద్యార్థులకు చేస్తున్న ప్రతిఫలంపై రాసిన కథనానికి ఆకర్షితునై జర్నలిస్టు రంగంలో అరంగేట్రం చేయడం జరిగిందన్నారు. కడుకుంట్ల గ్రామంలో ప్రస్థానం మొదలై హైదరాబాదులోని రాష్ట్రస్థాయి యూనియన్ లో పనిచేసేందుకు ప్రయాణం సాగిందన్నారు. కరోనా లాంటి విపత్తు పరిస్థితుల్లో జర్నలిస్టులు ఆరోగ్యం క్షీణించి అవస్థలు పడుతున్న తరుణంలో, వారికి స్వీయ నియంత్రణతో పాటు మనోధైర్యం కల్పించి నీకు మేము అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం వారి సమస్యల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పదవి పెరగడంతో తనపై ఇంకా బాధ్యతమైన పని పెరిగిందన్నారు. అంతకుముందు జర్నలిస్ట్ రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రమేష్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పనులు పారదర్శకంగా ఉండాలి

- పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందించాలి
- కేసారం రెండు పడకల గదుల ఇండ్ల పరిశీలన



**సూర్యాపేట, విశాలభారతి** కేసారం ఫేస్ 2 రెండు పడకల గదుల ఇండ్లలో సి.సి. రోడ్లు, సంప్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కేసారం మొదటి, రెండో ఫేస్ రెండు పడకల గదుల ఇండ్లను, ప్రైమరీ పాఠశాల అలాగే సూర్యాపేట లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్, జెడ్పి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేసారం ఫేస్ 1 రెండుపడకల గదుల ఇండ్లతో పాటు ఫేస్ 2 లోని సంప్, సి.సి రోడ్ల పనులను పరిశీలించి పనులు నాణ్యతతో ఉండాలని పనులు అలాగే వేగవంతం చేయాలని సూచించారు. రెండు పడకల ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లను త్వరలో చేపట్టాలని, వాటర్ లైన్, శానిటరీ పనులు సక్రమంగా మొదలు పెట్టనందున ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసారం లోని ప్రైమరీ, సూర్యాపేట లోని జెడ్పి ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు మైనర్ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులను వేగవంతం చేయాలని సూచించారు. తదుపరి ఫేస్ 2 రెండుపడకల గదుల ఇండ్ల పనులపై ఆర్.డి.ఓ, ఆర్.అండ్.బి ఇంజనీరింగ్ అధికారులతో పనులపై సమీక్షించి , పనులు వేగవంతం గా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.



# అనిల్ ఈరవత్రిని కలిసిన ముత్యాల సునీల్

**బాల్కొండ, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రిని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై పదవి బాధ్యత స్వీకరించిన అనిల్ ఈరవత్రిని ముత్యాల సునీల్ కుమార్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.




# నేడు డిమాండ్స్ డే ను విజయవంతం చేయండి

- పారిశుద్ధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

**వనపర్తి , విశాల భారతి::** మున్సిపల్ కార్యాలయం దగ్గర తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం ) వాటర్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశము ఎం. చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సి ఐ టి యు వనపర్తి జిల్లా కార్యదర్శి ,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ నేడు దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా డిమాండ్స్ డే జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని మండలాల్లో ఎక్కడికక్కడ అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, శ్రావణపల్లి బొగ్గు బావుల వేలంపాట ఆపాలని, మున్సిపల్ కార్మికులకు వ్యతిరేకంగా వచ్చిన జీవో నెంబర్ 1037 థర్డ్ పార్టీ కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలని ,నేడు అమల్లో ఉన్న పద్ధతి కొనసాగించాలని, జీవో నెంబర్ 60 ,63 అమలు చేయాలని కేటగిరీల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, అన్ని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో నూతన మున్సిపల్ వాటర్ వర్కర్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సి .శాంతయ్య, కోశాధికారిగా సురేందర్, ఉపాధ్యక్షులుగా రాముడు, గణేష్, మూర్తి ,సహాయ కార్యదర్శిగా ఎన్. కృష్ణయ్య, గోవిందు, ఎం. చంద్రయ్య , కమిటీ సభ్యులుగా ఎం.మహేష్ , ఆర్ .బాలకృష్ణ, విజయ్, వై. కృష్ణ, కే .మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



# విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సహాయం

- రూ.30వేలు అందజేసిన ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి:** విద్యార్థిని చదువు కోసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. ఇటివలే కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన రంగుల భూమేష్ గౌడ్ గుండె పోటుతో మరణించారు. ఆ కుంటుంబన్ని పరామర్శించిన ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అదే సమయంలో భూమేష్ గౌడ్ కూతురు నిషిత ఢిల్లీలోని బిట్స్ పిలానిలో బిఎస్సి కంప్యూటర్ సైన్స్ లో సీటు సాధించిందని తెలుసుకోని అభినందించి, ధైర్యంగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలబడాలని సూచించారు. చదువు విషయంలో ఇబ్బందులు ఎదురైతే తనను సంప్రదించాలని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సునీల్ కుమార్ మొదటి సెమిస్టర్ కోసం రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని నిశితకు పంపించారు. ఆ సహాయాన్ని ఉప్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిశితకు అందజేశారు.



# ఘనంగా శీతల భవాని పండుగ

**మరిపెడ, విశాలభారతి:** మున్సిపాలిటీలోని చంద్య నాయక్ నగర్ లో గిరిజనుల కట్టుబొట్టు వేషధారణ, ఆచార్య వ్యవహారాలు, సంస్కృతి ,సాంప్రదాయాలకు అతి పవిత్రంగా ప్రకృతిని పూజించడం ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అలాగే శీతల పండుగ సందర్భంలో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తుంది ప్రతి సంవత్సరం పెద్ద పూసాల కార్తీక మాసం మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా శీతల పండుగను జరుపుకోవడం ఆనవాయితీ ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరుపుకోవాలని గత ఐదు సంవత్సరాలుగా వివిధ గిరిజన సంఘాలు మత పెద్దలు, విద్యావంతులు వివిధ ప్రచారకర్తలు ప్రచారం నిర్వహిస్తుంటే ఈ సంవత్సరంలో 90 శాతం గిరిజన బంజారాలు ఒకేరోజు శీతల నిర్వహించుకోవడం జరిగింది అని అన్నారు. శీతల పండుగ విధానం పూర్వసు కార్తిలో మొదటి లేదా రెండో మంగళవారం జరుపుకునే ఈ పండుగను గిరిజన లంబాడా ఇండ్లలో కాకుండా తండా సమీపంలో ఒక ప్రత్యేక మందిరాన్ని ఏర్పాటు చేస్తారు.ఈ మందిరంలో ఏడుగురు దేవతామూర్తుల విగ్రహాలను ఎదురుగా లుంకిడియా విగ్రహం ఏడుగురు దేవతల వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా శీతల పండుగను గిరిజనులు బంజారాలు ఎంతో పవిత్రంగా భావించి ఈ పండుగను నిర్వహిస్తారు ఎంతో భక్తి శ్రద్ధలతో కాలనీవాసులు నృత్యాలు చేస్కుంటూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వాల్యా నాయక్, గుగులోతూ వాసు ,గుగులోత్ నామ నాయక్, మూడు కిషన్ నాయక్, బాణోతు లాల్య నాయక్, బాణోతూ సెట్రాం, గూగులోత్ రవి, వెంకన్న, భూక్యా భీమ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్ కోసం ఏబీవీపీ అనునిత్యం కృషి చేస్తుంది

- ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

**చింతపల్లి విశాల భారతి** చింతపల్లి శాఖ ఆధ్వర్యంలో చింతపల్లి మోడల్ స్కూల్, మోడల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సెమినార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యుడు యలమల గోపీచంద్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గత 75 ఏళ్లుగా ఎన్నో విద్యారంగ సమస్యల పట్ల పోరాటం చేస్తూ వస్తున్నదని కళాశాలలో మౌలిక వసతులు కావొచ్చు, ఫీజు రీయింబర్స్, హాస్టల్స్ సమస్యలు ఆకాడమిక్ సమస్యలు ఇలా విద్యార్థుల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తున్నదని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన పరిషత్ నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశ నలుమూలలా విస్తరిస్తూ 50 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా విరాజిల్లుతోందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి పరిషత్ పెద్దన్న పాత్ర పోషించిందని రాష్ట్ర సాధనకు అనేక వినూత్న కార్యక్రమాలు చేసి విద్యార్థి లోకాన్ని, యావత్ తెలంగాణ సమాజాన్ని నిస్వార్థంగా ఉద్యమం వైపు నడిపించిన ఘన చరిత్ర ఏబీవీపీ సొంతమని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో కూడా ఏబీవీపీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వినూత్న కార్యక్రమాలు నిర్వహించనుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నగర జాయింట్ సెక్రెటరీ కటికల ఈశ్వర్, దేవరకొండ ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు దామోజీ అమితేష్, శివ, సాయి, అఖిల్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన కార్యక్రమం

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్ర పరిధిలో పేరూరు గ్రామంలో కాఫీడు, విడ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్క వ్యక్తి బ్యాంకు ఖాతా నమోదు తప్పనిసరి చేసుకోవాలి ప్రతి వ్యక్తి మరియు కుటుంబం పొదుపు తప్పనిసరి అవసరమని ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి 50 సంవత్సరాల వయసు గల వ్యక్తులు జన్ ధన్ ఖాతా బ్యాంకు నందు నమోదు చేసుకోవాలని జన్ ధన్ యోజన పథకం ద్వారా సమాజంలో బలహీన వర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల మహిళలు చిన్నకారు రైతులు మరియు కూలీల కుటుంబాలు, బ్యాంకు సేవలు మరియు బీమా సౌకర్యాలు ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ చింత కామేశ్వరరావు, విడ్స్ కోఆర్డినేటర్ మాధవి ప్రసాద్ స్వరూప రమాదేవి భాస్కర్ ప్రజలు పాల్గొన్నారు.



# హరితహారం పనులను ప్రారంభించాలి

- డివిజనల్ పంచాయతీ అధికారి

**బాల్కొండ, విశాల భారతి:** హరితహారం యాక్షన్ ప్లాన్ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని ఆర్మూర్ డివిజనల్ పంచాయతీ అధికారి శివకృష్ణ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. మంగళవారం ఆయన భీమ్‌గల్ మండలం జాగిర్యాల్ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించినారు. సందర్శనలో భాగంగా పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించారు. వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా రోగాలను నివారించడానికి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలోని కాంపోషెడ్, డంపింగ్ షెడ్ ను పరిశీలించి సమీక్ష జరిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్,ఎంపిఓ గంగామోహన్, పంచాయతీ కార్యదర్శి అర్చన,ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం ప్రత్యేక బస్సులు

- డిపో మేనేజర్ డి. సురేందర్



**సూర్యాపేట, విశాలభారతి** ప్రతి నెల పౌర్ణమి రోజుకు అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం సూర్యాపేట నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ డి. సురేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న శుక్రవారం సూర్యాపేట డిపో నుండి అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల (తిరువణ్ణామలై) గిరి ప్రదక్షిణకు వెళ్లాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి నెల పౌర్ణమి రోజున సూర్యాపేట డిపో నుండి స్పెషల్ బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న పౌర్ణమిని పురస్కరించుకుని జులై 19 న శుక్రవారం రోజు రాత్రి 8 గంటలకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్ బయలుదేరుతుందని తెలిపారు. జులై 20 న శనివారం ఉదయం కాణిపాక చేరుకొని వరసిద్ధి వినాయకుని దర్శనం చేసుకోవడం.. సాయంత్రయానికి గోల్డెన్ టెంపుల్ చేరుకొని సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అమ్మవారి దర్శనం చేసుకొని చివరకు రాత్రి 12 గంటల్లోపు అరుణాచలంకు బస్ చేరుకుంటుందని చెప్పారు. జులై 21 న ఆదివారం తెల్లవారుజామున గిరి ప్రదక్షిణ చేసుకొని మధ్యాహ్నం లోపు తిరువన్నామలై నవ శివలింగాల దర్శనం చేసుకొంటారని,అదే రోజు సాయంత్రం 5 గంటల సమయంలో తిరుగు ప్రయాణమై మరుసటి రోజు జులై 22 సోమవారం రోజు ఉదయం 9 గంటలకు సూర్యాపేటకు చేరుకోనున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరికి టిక్కెట్ ధర రూ.4000గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటి నుండి ప్రతి నెల పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్ సర్వీస్ ను నడుపనున్నట్లు తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ సీట్ల సౌకర్యం కూడా ఉందన్నారు. ఇట్టి స్పెషల్ యాత్ర బస్సుల బుకింగ్ కోసం ఇంచార్జ్ గరిణె ఏకాంబరము సెల్: 7382836177, 9951613278 నెంబర్ లలో సంప్రదించవచ్చు, ఇంకా మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ 9032153066, డిపో మేనేజరు 7989225791 సెల్ నెంబర్ లలో సంప్రదించవచ్చని తెలిపారు.



# మంత్రి సీతక్కకు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నరేష్

**ఆలేరు, విశాలభారతి:** ములుగు శాసన సభ్యులు పంచాయతీరాజ్ శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) 53వ జన్మదిన వేడుకలు ములుగు జిల్లాలోని జంగాలపల్లి ఘనంగా జరిగాయి, రాజాపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్ మంత్రి సీతక్కను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి వారి ప్రసాదం అందజేసి శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు, ఇంజ శ్రీరాములు, యాదగిరిగుట్ట ఏస్సీ సెల్ అధ్యక్షులు బుడీద మధు, గ్రామ శాఖ కాకల్ల శ్రీకాంత్,గోలీ ఉదయ్ కిరణ్, ఇంజ చీంటు,ఇంజ కార్తిక్, తదితర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూర్య తండాలో ఘనంగా సీత్ల భవాని పండుగ

**తుంగతుర్తి, విశాలాభారతి:** మండల కేంద్రంలోని సూర్య తండా గ్రామ పంచాయితీలో తాజా మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్ ఆధ్వర్యంలో మంగళ వారం రోజు గిరిజనులు పూజించే సీత్ల భవాని పండుగ డప్పు, మేళతాళాలతో గిరిజన వేషధారణ తో ఘనంగా చేసారు.వివిధ రోగులబారి నుండి చనిపోతున్న పశుసంపదను కాపాడాలని కోరుతూ గిరిజనులు సప్త మాతృకలు అయినా (ఏడుగురు దేవతలు) మేరామ,తొల్జా,మంత్రాల్,కేంకాలి,హీంగ్లా,ధ్వాళ్యగర్, సిత్లా దేవతల్ని పూజించే సంస్కృతి గిరిజనులు. పునర్వసు కార్తెలో మొదటి లేదా రెండవ మంగళవారం జరుపుకునే ఈ పండుగ ఇండ్లలో కాకుండా తండాకు దూరంగా ఏడుగురు దేవతల విగ్రహాలను (రాళ్ళను) ఎత్తుల వారీగా ఒక వరుస క్రమంలో పేరుస్తారు. నైవేద్యంగా ఘూగ్రి ఒక రోజు ముందు నాన బెట్టిన(జొన్నలు,పప్పు ధాన్యాలు) పెళ్లి కాని గిరిజన యువతులు సమర్పించి మొక్కులు చెల్లించిన తరువాత గొర్రె పోతులను గ్రామ గిరిజన పెద్దలు జర్గా పట్టించి బలి ఇస్తారు.ఈ పండుగ ముఖ్యంగా పశువులు రోగాల నుండి ఏడుగురు దేవతలు కాపాడాలని గిరిజనులు నమ్మకం. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు లాకవాత్ రెడ్యా నాయక్ భిక్షం,యాదగిరి,శ్రీను,రమేష్,రాంధాన్, యాదగిరి,రవి,శక్రు,రాము,బుజ్జి,సోనా,జమ్మ,సరోజ,రజిత, గిరిజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం

**నూతనకల్, విశాలభారతి:** విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక విద్యార్థి సంఘం పి డి ఎస్ యు అని పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ పాల్గొని మాట్లాడుతూ కళాశాలకు స్కూళ్లకు వస్తున్న విద్యార్థులకు విప్లవ స్వాగతం స్వాగతం తెలియజేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారన్నారు. గత సంవత్సరంలో ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు నేటి వరకు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, హాస్టల్, కాలేజీ, స్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు సాయి, గణేష్, అప్సర్, పండు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.





# ఫ్లై ఓవర్ పనుల్లో నాణ్యతలు పాటించండి

- అభివృద్ధి పనుల్లో అలసత్వం లేకుండా పూర్తిచేయండి
- గచ్చిబౌలి లో గ్రేటర్ కమిషనర్ కాటా అమ్రపాలి పర్యటన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** గచ్చిబౌలి వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కాటా అమ్రపాలి అధికారులను ఆదేశించారు.శేరిలింగంపల్లి జోన్ పరిధిలో మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ కాటా ఆమ్రపాలి ఉదయం విస్తృతంగా పర్యటించారు.ఈ మేరకు గచ్చిబౌలి వద్ద చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులకు సంబంధించి భూ సేకరణను వేగవంతం చేయాలని అందుకోసం సేకరించాల్సిన ఆస్తుల యజమానులకు టిడిఆర్ లేదా నగదు రూపంలో పరిహారం అందజేసే ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు.ఇందుకు సంబంధించి కోర్టు కేసులు ఏమున్నా వాటిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం ఐఐటి జంక్షన్ లింగంపల్లి ఆర్ యుబి,మసీద్ బండ పరిసరాలను కమిషనర్ ఆమ్రపాలి తనిఖీ చేశారు. జంక్షన్ల అభివృద్ధి,ఫ్రీ లెఫ్ట్ ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సూచించారు.ట్రాఫిక్ సమస్యలు నెలకొనకుండా అధికారులు పలు విభాగాలతో సమన్వయం చేసుకుంటూ కూడళ్లను మరింతగా సుందరీకరించాలని తెలిపారు. కొత్త ప్రాజెక్టులకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. మసీద్ బండ నుంచి గచ్చిబౌలి రోడ్డు వరకు విస్తరణ కోసం చేపట్టిన పనులలో కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఐటీ ప్రాంతంలో సుందరి కరణ పనులు రహదారి విస్తరణ పనులు వేగంగా జరగాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఎస్సార్ డిపిసి ఈ దేవానంద్,ప్రాజెక్టు విభాగం అధికారులు,ఇతర విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటింటా మలేరియా సర్వే

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో జోనల్ మలేరియా అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా ఇంటింటి సర్వే మంగళవారం నిర్వహించారు. రక్త నమూనాలు సేకరించి మలేరియా పరీక్షలు చేయగా ఒకరికి మాత్రమే మలేరియా ఉన్నట్లు నిర్ధారించారు. గత ఏడాదికి ఈ ఏడాదికి మలేరియా కేసులు తగ్గాయని మలేరియా పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం దోమతెరలు వాడకం పై అవగాహన కల్పించారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి మలేరియా పరీక్ష వెంటనే నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు

- కాంగ్రెస్ యువజన నాయకులు

**బాల్కొండ,విశాలభారతి:** రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై పదవి బాధ్యతలు తీసుకున్న అనిల్ ఈరవత్రిని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు నాగేంద్ర బాబు, బాల్కొండ నియోజకవర్గం యువజన కార్యదర్శి శ్యామ్, మనోజ్, నితీష్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడిగా యాకయ్య

**పాలకుర్తి, విశాలభారతి:** దివ్యాంగుల సేవా సమితి పాలకుర్తి మండల అధ్యక్షుడిగా మల్లంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో దివ్యాంగుల సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షురాలు శివరాత్రి సుగుణ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్లపల్లి యాకయ్య, ఉపాధ్యక్షుడిగా గాదరి యాదగిరి, కార్యదర్శిగా వంగాల మల్లికాంబ, కోశాధికారిగా నారబోయిన యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆరూరి యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన యాకయ్య మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల కోసం పోరాడుతానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు.

# తపాల శాఖలో కొత్త నియామకాలు

**సూర్యాపేట, విశాలభారతి** తపాల శాఖలో కొత్త నియామకాలు చేపడుతున్నట్లు సూర్యాపేట డివిజన్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి సైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులైన వారి లక్ష్యం కోసం అకుంఠిత దీక్షతో పని చేయగలిగిన యువతీ యువకుల కోసం తపాల శాఖ సూర్యాపేట డివిజన్ సువర్ణావకాశం అందిస్తుందన్నారు. సూర్యాపేట డివిజన్లోని 347 పోస్టు ఆఫీసుల పరిధిలో పనిచేయుటకు 18 ఏండ్లు నిండి 10వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతిభావంతులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అనుభవం లేకపోయినా వారికి తగు శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. ఎంపికైన వారు డివిజన్ పరిధిలో ఎక్కడైనా పనిచేసేందుకు అర్హులు అన్నారు. గృహిణిలు, పార్ట్ టైం ఉద్యోగులు, ఇతర ఇన్సురెన్స్ కంపెనీల ఏజెంట్లు, పోస్టు ఆఫీసు ఏజెంట్లు కూడా ఈ ఏజెన్సీ తీసుకోవచ్చన్నారు. ఈ ప్రక్రియలో సుమారు 100 మందికిపైగా ఏజెంట్లను నియమిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు ఎస్ఎస్సీ మెమో, ఆధార్ కార్డు, పాస్ఫోటోలు తీసుకొని ఈ నెల 18న ఉదయం 10 గంటలకు సూర్యాపేట హెడ్ పోస్టు ఆఫీసులో జరుగు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. మిర్యాలగూడెం హెడ్ పోస్టు ఆఫీసు పరిధిలోని ఈ నెల 19న ఉదయం 10 గంటలకు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 9985392675 నెంబర్ను సంప్రదించాలని కోరారు.



# ఫాగింగ్ కు పాతర.. దోమల జాతర..

**భీమదేవరపల్లి విశాల భారతి** గ్రామాల్లో దోమలు విజృంభిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలలో పరిస్థితి అధ్వానంగా మారిందని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఫాగింగ్ చేపట్టి దోమలను నిర్మూలించాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో గ్రామాల్లో రోగాలబారిన పడుతున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్ర పర్చి దోమలు వృద్ధిచెందకుండా ఎటువంటి పనులు చేపట్టడం లేదు. ప్రభుత్వం గతంలో సరఫరా చేసిన ఫాగింగ్ యంత్రాలను మూలన పడేశారు. దోమలు నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరారు.



# పటేల్ రమేష్ రెడ్డికి శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టులలో పటేల్ రమేష్ రెడ్డికి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు అప్పగించారు.ఈ మేరకు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు పల్లె వెంకటరెడ్డి మంగళవారం రమేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ ఎంపీపీ

**కురవి, విశాలభారతి:** మాజీ ఎంపిపి గుగులోత్ పద్మావతి రవి నాయక్, మాజీ ఎంపీటీసీలు మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ను ఘనంగా సత్కరించారు. ఎంపిపి, ఎంపిటిసిల పదవి కాలం ముగియడంతో మంగళవారం ఉగ్గంపల్లిలో మాజీ మంత్రి రెడ్యానాయక్ ను కృతజ్ఞతా పూర్వకంగా కలిశారు. ప్రజా ప్రతినిధులుగా అవకాశం కల్పించి ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ మీరు ఎల్లప్పుడూ పదవి ఉన్న లేకున్నా ప్రజల్లో ఉండాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటే మళ్ళీ మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. మీకు నేను అండగా ఉంటానని ఏవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఏ సమస్య వచ్చినా నా దగ్గరికి ఏ టైం లో అయిన రావచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి, సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య, కురవి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాదావత్ రాజు నాయక్, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, ఎంపిటిసి లు తేజావత్ భోజ్యానాయక్, పోతుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# స్వామినాదన్ కమిషన్ సిపారసులను అమలు చేయాలి

- సిపిఐ రైతు సంఘం డిమాండ్

**పాలకీడు, విశాలభారతి:** రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ స్వామినాదన్ కమిషన్ సూచించిన సిపారసులను అమోదించకుండా, అమలు చేయకుండా అమలు చేస్తున్నట్లుగా, కేంద్రం అబ్బదపు ప్రచారం చేయటం, రైతులను మోసం చేయటమేనని రైతు సంఘం జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14 పంటలకు మద్దత్తు ధర నామ మాత్రంగా పెంచిందని, రైతులకు ఇప్పుడు వున్న పెట్టుబడులకు ఏ మాత్రం గిట్టుబాటు కాదని, వరి దాన్యం క్వింటా 3 మూడు వేల రూపాయలు గా ప్రకటించాలని అయన డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వరుసగా రెండో సంవత్సరం కూడా నిండ లేదని, గత సంవత్సరం నీళ్లు లేక వేసిన పెట్టుబడులు కూడా రాక తీవ్రంగా నష్టపోయి వున్నారని, ఈ సంవత్సరం కూడా అదే పరిస్థితి నెలకొన్నదని, సాగర్ ఆయకట్టు పరిధిలో కనీసం వర్షాలు కూడా పడటం లేదని, రైతులు బోర్ల మీద బోర్లు వేసి, బావులు తీసి ఆర్థికంగా నష్టపోయి వున్నారని, కావున ప్రభుత్వం సాగర్ ఆయకట్టు పరిధిని కరువు ప్రాంతం గా ప్రకటించి రైతులకు ఎకరాకు 50 యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతులను ఆదుకోవాలని, లేకుంటే రైతులు అప్పుల పాలై ఆత్మ హత్యలకు పాల్పడే ప్రమాదం వున్నదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, రైతు సంఘం నాయకులు మెండే లింగయ్య, గోధుమల శ్రీనివాస చారీ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

- ఎమ్మెల్యే గాంధీ

**విశాల భారతి, శేరిలింగంపల్లి:** చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప కమిషనర్ వంశీ కృష్ణ శేరిలింగంపల్లి జోన్ యుబిడి డైరెక్టర్ అనిల్ తో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకాపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం సందర్భంగా నేడు మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి కాలనీలో వనమహోత్సవం హరిత వైభవోత్సవంగా విరాజిల్లలని, కాలనీలు పచ్చని మణిహారం గా మారునుందని,కాలనీలో ప్రధాన రహదారికిరువైపుల, అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగినదన్నారు. కాలనీ లో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తోసుకోవడం అభినందనియమని,మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు,చుట్టపక్కల కాలనీ ల వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు యుబిడి మేనేజర్లు సమీరా,విక్రమ్ చంద్ర,మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, గోపి, ఓర్సు వెంకటేష్,అక్బర్ ఖాన్ గుడ్ల ధనలక్ష్మి, వరలక్ష్మి , నరేందర్ బల్లా, యూసఫ్,హుసేన్ ,ఎల్లమయ్య,రాహుల్,సందీప్,దీక్షిత్, అవనాష్ ,ఉదయ్,వెంకటేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే




**మహబూబాబాద్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని జామండ్లపల్లి ఆవరణలో ఉన్నటువంటి ఫారెస్ట్ ఎఫ్ఓ ఆఫీస్ ఆవరణలో నిర్వహించినటువంటి 75వ వన మహోత్సవ కార్యక్రమంలో శాసన సభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఒక మొక్కను నాటి దానిని రక్షించవలసిందిగా కోరారు. ఈరోజు మీరు నాటే మొక్క రేపటి మానవాళికి రక్షణ కవచంగా మారుతుందన్నారు. వన రక్షిత రక్షిత అన్న నినాదాన్ని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకులు పాటించి ఈ యొక్క మొక్కలు నాటి కార్యక్రమాన్ని తమ తమ గ్రామాల్లో నిర్వహించ వలసిందిగా కోరారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో యువత చురుగా పాల్గొనాలని నేటి తరానికి ఆక్సిజన్ ఎంతో అవసరమో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎఫ్ఓ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్, మరియు పట్టణ నాయకులు, జిల్లా నాయకులు, జామల్లపల్లి వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొగత జలపాత పర్యాటకులకు హెచ్చరికలు జారీ





**వాజేడు, విశాలభారతి:** మండల పరిధిలోని చీకుపల్లి బొగత జలపాతాన్ని సందర్శిస్తున్న పర్యాటకులు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని వెంకటాపురం సీఐ బండారు కుమార్ హెచ్చరించారు. మంగళవారం బహుత జలపాతాన్ని సందర్శించిన ఆయన పర్యాటకులకు అవగాహన కల్పించారు. బొగత జలపాతం లో పనిచేస్తున్న అధికారులు పర్యటకులను లోతట్టు ప్రాంతాలకు అనుమతించకూడదని ఆయన అన్నారు. లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురై ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై హరీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుంచి పార్కు స్థలాన్ని కాపాడాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్

**పటాన్ చెరు,విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలోని పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఇండ్ల నిర్మాణాలను చేపట్టుతున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాల మురళీ కృష్ణ (చిన్న ముదిరాజ్) డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. కొందరు ప్రయివేట్ వ్యక్తులు పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఇతరులకు యథేచ్ఛగా విక్రయిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం దారుణం అన్నారు. కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకొని పార్కు స్థలాలను కాపాడాలని కోరారు.



## ఎస్సై మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

- బత్తుల లక్ష్మీనారాయణ

**సైదాపూర్, విశాల భారతి** భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం లక్ష్మీనారాయణ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ అధికారి జీవితానికే గ్యారెంటీ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి శ్రీనివాస్ కుటుంబం సభ్యులకు న్యాయం చేయాలన్నారు. ఈ మృతికి కారకులైన అగ్రకుల అహంకారి సిఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ కారణమైన వారి మీద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి అని అన్నారు. అదే విధంగా దోషులను విధుల నుంచి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా అందజేసి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని.. ప్రకటించని యెడల రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అందే అనిల్,పొడిసెట్టి వెంకటస్వామి,దూల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు లేదు.. సైడ్ డ్రైనేజీ లేదు



**తొర్రూరు, విశాలభారతి:** జిల్లాలో దినదినాభివృద్ధి అభివృద్ధి చెందుతున్న తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోగల బీరప్ప నగర్ లోని నలంద స్కూల్ వెనక బజారులో సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు ప్రజా ప్రజలకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడు లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గత సంవత్సరం నవంబర్ లో రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మిస్తామని చెప్పి కంకర పోసి ఇప్పటివరకు పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నారు. దీంతో కంకర రోడ్డుపై వాహనాలు దారులు, కాలనీవాసులు నడవడం ఇబ్బందిగా మారడంతో పాటు పలువురు పడినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపనులు చేపట్టాలని పలుమార్లు మున్సిపల్ అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరగా నిధులు మంజూరు అయినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుత వర్షాకాల లో సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని, ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించికాలనీని పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను సిబిఐచే విచారణ చేపట్టాలి

**భీమదేవరపల్లి విశాల భారతి** బలహీనవర్గాల ముద్దు బిడ్డ తమిళనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన నాయకుని హత్యను దేశవ్యాప్తంగా బహుజన సమాజం మొత్తం ఖండించాలని, బలహీన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంతో పోరాడుతున్న నాయకుడు ఆర్మ్ స్ట్రాంగ్ ను హత్య చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తూ, దుండగులను కఠినంగా శిక్షించాలని, ఈ హత్య కేసును సిబిఐ చే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసఫ్, మాదుగుల జయపాల్, వేముల జగదీష్, గిరిమళ్ళ చంద్రమౌళి, గంగారపు రవి పాల్గొన్నారు.



## ఘనంగా ఏబీవీపి 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొర్రూరు, విశాలభారతి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్( ఏబీవీపి )76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొర్రూరులో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వెంకటేశ్వర కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగధారి సిద్దు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం విద్యార్థుల లో దేశభక్తిని పురిగొల్పి వారిని ఈదేశాభివృద్ధికి పాటుపడేవిధంగా జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా 1949జులై9న డిల్లీ యూనివర్సిటీ లో స్థాపించిన ఏబీవీపి,నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం గా ఆవిర్భవించింది అని తెలిపారు. గత డబ్బై ఐదు ఏళ్ళుగా విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేసి విద్యార్థుల పక్షాన కొట్లాడి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన ఏబీవీపి, హాస్టల్ల దుస్థితి పై, స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్స్, ఉపాధ్యాయ, ఉద్యోగ ఖాళీల భర్తీ వంటి సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా ఎన్నో సామాజిక సమస్యలపై స్పందించి విద్యార్థుల లో సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాలను చేపట్టింది అని తెలిపారు.యూనివర్సిటీల లో తిష్టవేసిన దేశ వ్యతిరేక శక్తులను తరిమి కొట్టి యూనివర్సిటీ లను కాపాడిన ఘనత ఏబీవీపి కే దక్కుతుంది అని, తెలంగాణ ఉద్యమంలో లక్షలాది మంది విద్యార్థలను పోరాటం లో భాగస్వాములను చేసి ముందుండి కొట్లాడిన ఏబీవీపి, రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించి తెలంగాణ విద్యార్థుల దమ్ము ను అప్పటి యూపీఏ ప్రభుత్వానికి తెలియజేశామని అన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపి పూర్వ కార్యకర్తలు డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్,ఏబీవీపి పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె కుమార్, పెండ్యాల గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఏబీవీపి నాయకులు మహేష్,సాయి,రవి, శివ, మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.





## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- అమీన్ పూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

**పటాన్ చెరు,విశాలభారతి :**రైతులకు మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేల్లి రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆరోపించారు. రైతు సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అమీన్ పూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో అమీన్ పూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, ప్రధాని రైతు పథకాలు అమలు చేయాలని, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అమీన్ పూర్ తహసీల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు, అంజిరెడ్డి, శ్రీహరి, బీజేపీ ఉపాధ్యక్షులు రమాదేవి, నాయకురాలు లత, సంధ్య, శంకర్, పెద్ద వీరేష్, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ హాస్టల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ పటాన్ చెరు డివిజన్ కన్వీనర్ రవికిరణ్

**పటాన్ చెరు,విశాలభారతి :**ఎస్సీ హాస్టల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ పటాన్ చెరు డివిజన్ కన్వీనర్ రవి కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉప తాహసిల్దార్ కార్తీక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కన్వీనర్ రవి కిరణ్ మాట్లాడుతూ పటాన్ చెరులోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. గత 3 నెలలుగా బోర్ చెడిపోయిందని ఇంత వరకు బాగు చేయలేదనన్నారు. హాస్టల్ కి ప్రహరీ గోడ లేకపోవడం వల్ల బైట వక్తులు వస్తూ పోతుండడంతో అనేక ఇబ్బందులు అవుతున్నాయని, పందులు, కుక్కలు, పాములు విష సర్పాలతో ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్ లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హాస్టల్లో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుకారం, అర్జున్, భాస్కర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి :**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇబ్రహీంపట్నం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏబీవీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ కన్వినర్ కళ్లెం సూర్యప్రకాష్ మాట్లాడుతూ 1949 జూలై 9న ఏబీవీపీ ప్రారంభమైందన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలు, యూనివర్సిటీల్లో విద్యార్థుల సమస్యల కోసం కృషి చేసిందన్నారు. నిరంతరం విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ , నగర కార్యదర్శి మహేందర్, ఆశ్వంత్, నాని, అజయ్ తదితరులు పాల్గొన్నారు..



## సీతక్క ఉక్కు,మట్టి మనిషి

- ఓరుగంటి ఆధ్వర్యంలో అన్నదానం

**సికింద్రాబాద్, విశాలభారతి:**మంత్రి సీతక్క ఉక్కు ,మట్టి మనిషి అని,ఒక ప్రజా ప్రతినిది ఎలా ఉండాలో ఆమె దానికి ఉదాహరణని, నిరుద్యోగ జేఏసీ వ్యవస్థాపకుడు ,ఓయూ జేఏసీ చైర్మెన్ , కాంగ్రెస్ నేత ఓరుగంటి. కృష్ణ అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో సీతక్క పుట్టిన రోజు సందర్భంగా "మహా అన్నదాన " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కృష్ణ మాట్లాడుతూ. కరోనా లాంటి కఠినమైన రోజుల్లో సితక్క తన నియోజకవర్గ పరిధిలోని అందించిన సేవాలు ప్రశంసించారు. ఒక ఆదివాసీ బిడ్డగా ఆమె నేటి రాజకీయ, ప్రజా ప్రతినిధులకు స్పూర్తి అన్నారు. రానున్న రోజుల్లో సీతక్క సీఎం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొరివి బాలకృష్ణ, వలిగొండ నరసింహన , అంజి, నగేష్, నగేష్ నాయక్ , సత్తి , శివ, సురేష్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు



## నెల్లుట్ల కు జ్యోతిష రత్న పురస్కారం

**కూకట్ పల్లి,విశాలభారతి:**కె పీ హెచ్ బీ కాలనీ కి చెందిన ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి నెల్లుట్ల వేణు గోపాలరావు కి జ్యోతిష్య రత్న అవార్డు ప్రదానం జరిగింది. ఈ నెల 07 వ తేదీన, హబ్సిగూడ లోని, కినారా గ్రాండ్ లో, జరిగిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భగా పలువురు వక్తలు జ్యోతిష్య విభాగంలో నెల్లుట్ల సేవలను కొనియాడారు. విశ్వ జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, పుచ్చా శ్రీనివాస రావు, పాలపర్తి శ్రీకాంత శర్మ, ఎల్ ఎస్ సిద్ధాంతి, పెండ్యాల సూర్యం శర్మ పాల్గొన్నారు.



## సామాజిక బాధ్యతతో జర్నలిస్టులు పనిచేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డిని హెచ్ యూ జె ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో పని చేయాలన్నారు.అటు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.జర్నలిస్టు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గడచిన పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతుకులను ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మీడియా అకాడమి చైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి,మాజీ చైర్మెన్ దేవులపల్లి అమర్, నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ, జాతీయ నాయకులు కల్లూరి సత్యనారాయణ, హైద్రాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శిగ శంకర్, కార్యదర్శి షౌకత్, జర్నలిస్టులు నాయకులు పాల్గొన్నారు.

## గీతం అధ్యాపకుడికి డీఆర్డీవో పరిశోధనా ప్రాజెక్టు



**పటాన్‌చెరు,విశాలభారతి:**హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.దుర్గా భాస్కర్ యురుజాలకి రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో)లోని డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీ మేనేజ్ మెంట్ (డీఎఫ్టీఎం) ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసినట్టు మంగళవారం వెల్లడించారు. 'ఎన్‌మిథైల్ పాలీ3 వివెల్ టేట్రాబోల్ ఎనర్జిటిక్ బైండర్ ను కలిగి ఉన్న ఆక్సిరేన్ యొక్క సింథటిక్ మార్గం అభివృద్ధి' పేరిట చేపడుతున్న ఈ పరిశోధన ప్రాజెక్టు 30 నెలల వ్యవధిలో పూర్తిచేయాలని డీఎఫ్టీఎం వర్గాలు సృష్టినించినట్టు తెలిపారు. డీఆర్డీవో ఇండస్ట్రీ అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (డీఐఏసీవోఈ) యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పథకం కింద ఈ పరిశోధనకు గాను రూ.42.90 లక్షల గ్రాంటును మంజూరు చేశారని, డాక్టర్ దుర్గా భాస్కర్ ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకుడిగా వ్యవహరిస్తారన్నారు. ఎమ్మెస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ)లో ప్రథమ శ్రేణి ఉత్తీర్ణంతో పాటు ఒక ఏడాది అనుభవం ఉన్న వారు ఈ ప్రాజెక్టులో ప్రాజెక్టు అసోసియేట్ (సీఏ)గా పనిచేయవచ్చని, వారికి నెలకు రూ.31 వేలతో పాటు ఇంటి అద్దెతో ఫెలోసిస్ లభిస్తుందిని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం డాక్టర్ దుర్గా భాస్కర్ ను 9492717834లో సంప్రదించాలని, లేదా byamajal@gitam.edu కు ఈమెయిల్ చేయాలని సూచించారు. డీఆర్డీవో నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ దుర్గా భాస్కర్ ను గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా తదితరులు అభినందించి, గడువురోగా పరిశోధనను పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు పేర్కొన్నారు.



## ప్రభుత్వ భూములను కాపాడాలి

- ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ప్రాంతాలను ఆక్రమణల నుండి రక్షించడానికి స్పెషల్ టీమ్
- జిల్లాలో రెండు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక


**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**ప్రభుత్వ భూములను కాపాడి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ప్రాంతాలను ఆక్రమణల నుండి రక్షించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగర కలాన్ రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతిరాజ్, పోలీసు, హెచ్‌ఎండిఏ లేక్స్, విద్యుత్ , సర్వే జిల్లా అధికారులతో కలెక్టర్ శశాంక ప్రభుత్వ భూములు పరిరక్షణ, సరస్సుల ఆక్రమణల తొలగింపు పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూములను ఆక్రమణల నుండి రక్షించడానికి, సరస్సుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ప్రాంతాలను ఆక్రమణల నుండి రక్షించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ భూములు, సరస్సుల రక్షణ, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ఏరియాలోని ఆక్రమణలను తొలగించడం కోసం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏసీపి స్థాయిలో రెండు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టీమ్ - వన్ (ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం), టీమ్ టూ (రాజేంద్ర నగర్, శేర్లింగంపల్లి, షాద్ నగర్, చేవెళ్ల) టాస్క్ ఫోర్స్ బృందాలుగా ఉంటాయని తెలిపారు. అంతే కాకుండా ప్రస్తుతం ప్రజావాణి, సాధారణ ఫిర్యాదులలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయత్, పోలీసు అధికారుల సహాయంతో ప్రభుత్వ భూములు, ఎఫ్‌టిఎల్, బఫర్ ఏరియాపై జరిగిన ఆక్రమణలు టాస్కోఫర్స్ బృందాల పరిధిలో భౌతిక తనిఖీ నిర్వహించి, అన్ని రకాల అక్రమ నిర్మాణాలను అరికట్టడానికి, వెనువెంటనే అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.ఈ విషయంలో అధికారులు ఏదైనా నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే సీసీఏ నిబంధనల ప్రకారం వారిపై చర్యలు చేపట్టవలసి వస్తుందని తెలిపారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్, హెచ్‌ఎండిఏ లేక్స్, పంచాయతీ, విద్యుత్, సర్వే సిబ్బంది తదితర అధికారులు టాస్కోఫర్స్ బృందంలో ఉంటారని తెలిపారు. ఈ సమావేశం లో డిఆర్ఓ సంగీత, అర్డిఓ లు సాయిరాం, సూరజ్ కుమార్, అనంతం రెడ్డి, వెంకట్ రావు, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# OTT ప్లాట్‌ఫామ్‌లో యారో సినిమాస్ తాజా చిత్రం "విందు భోజనం" హల్చల్



హైదరాబాద్, 09 జూలై 2024 - యారో సినిమాస్ యొక్క తాజా బ్లాక్ బస్టర్, "విందు భోజనం", ఇటీవల ఆహా OTT ప్లాట్‌ఫారమ్‌లో విడుదల చేయబడింది. విడుదలైనప్పటి నుండి, ఈ చిత్రం ఘననీయమైన ప్రశంసలను మరియు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను అందుకుంది. కార్తీక్.ఎస్ దర్శకత్వం వహించిన "విందు భోజనం", సమిష్టి తారాగణాన్ని కలిగి ఉంది మరియు ఒక ప్రత్యేకమైన సినిమా అనుభూతిని ఇస్తుంది. చలనచిత్రం యొక్క ఆకర్షణీయమైన కథాంశం, అద్భుతమైన ప్రదర్శనలు మరియు ఆకర్షణీయమైన విజువల్స్‌తో తెలుగు సినిమా వీక్షకులను ఆకర్షించింది. ఈ చిత్రంలో నటీనటులు: అఖిల్ రాజ్ ఉద్దెమరి, ఐశ్వర్య హోలక్కల్, సిద్ధార్థ్ గొల్లపూడి, అభిషేక్ బొడ్డేపల్లి, హర్ష వర్ధన్, అనిత చౌదరి, కేశవ్ దీపక్, అశ్రిత వేముగంటి, మురళీకృష్ణ, బాల మరియు వీరబద్రమ్. అజయ్, దేవ్ దీప్ కుందు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రీ సంగీతం సమకూర్చారు. 'విందు భోజనం'కు ఆహాపై వచ్చిన ఉత్సాహభరితమైన స్పందన చూసి మేము సంతోషిస్తున్నాము" అని ఆరో అడ్వర్టైజింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు & మేనేజింగ్ డైరెక్టర్, యారో సినిమాస్ నిర్మాత - బూసం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. "ఈ చిత్రం అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునే హై-క్వాలిటీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తుందన్న నమ్మకం మాకందరికీ ఉంది.








## చియాన్ విక్రమ్ తంగలాన్ నేడు ట్రైలర్ రిలీజ్

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "తంగలాన్" సినిమా ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. ఈ నెల 10వ తేదీన "తంగలాన్" ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. "తంగలాన్" సినిమా కోసం విక్రమ్ మారిపోయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. "తంగలాన్" ట్రైలర్ పై కూడా మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.....



## కాజల్ మాత్రమే టార్గెట్..!

మెగాస్టార్ చిరంజీవి, విశ్వనటుడు కమల్ హాసన్ లాంటి స్టార్ హీరోలతో కలిసి పనిచేయాలంటే హీరోయిన్లు అయితే సరిపోదు. వాళ్లకి అదృష్టం కూడా కలిసిరావాలి. అప్పడే వాళ్లతో నటించే ఛాన్స్. కానీ చందమామ కాజల్ అగర్వాల్ విషయంలో మాత్రం అదృష్టం ఒక్కటే కాదు. అంతకు మించి లక్ ఉంటే తప్ప పనయ్యేలా లేదు. అవును ఈ హీరోలిద్దరి విషయంలో కాజల్ కి చేదు అనుభవమే ఎదురైంది. అనుభవం అనేకంటే చిన్నపాటి అవమానంగానేని దీన్ని భావించాలని నెగిటివ్ సెన్స్ సైతం తెరపైకి వస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన `ఆచార్య` సినిమాలో హీరోయిన్ గా ఎంపికైన సంగతి తెలిసిందే. ఆమెపై షూటింగ్ కూడా చేసారు. చిరుకి మెయిన్ లీడ్ ఆమె కావడంతో చాలా రోజులు షూట్ లో పాల్గొంది. కానీ రిలీజ్ అయ్యే సరికి తెరపై కాజల్ ఎక్కడా కనిపించలేదు. ఇదేంటి కాజల్ లేదని అభిమానులంతా సందేహపడ్డారు. కానీ ఆమె పోర్షన్ ని చివరి నిమిషయంలో తొలగించాల్సి వచ్చింది. సినిమా లెంగ్త్ పెరిగిపోవడం సహా ఆమె పాత్ర అంత కీలకం కాకపోవడంతో ఆమె పోర్షన్ మొత్తాన్ని తొలగించారు. ఇదే రకమైన అనుభవం `భారతీయుడు-2`లోనూ ఫేస్ చేస్తోంది. ఈ సినిమాలో కాజల్ తో పాటు రకుల్ ప్రీత్ సింగ్ కూడా మెయిన్ లీడ్ కి ఎంపికయ్యారు. కాజల్ పై షూటింగ్ కూడా చేసారు. కమల్ సరసన కాజల్ ని చూడొచ్చని అభిమానులు ఆశపడ్డారు. కానీ నిరాశే ఎదురవుతుంది. ఆమె పాత్రని రెండవ భాగం నుంచి భారతీయుడు మూడవ భాగానికి తరలించారు.రెండవ భాగంలో కాజల్ పాత్ర అవసరం లేదని భావించి శంకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ ఆమె సహనటి రకుల్ ప్రీత్ సింగ్ పాత్ర మాత్రం ఉంటుంది. దీంతో మరోసారి కాజల్ కి చేదు అనుభవం తప్పలేదు. అభిమానులకు నిరాశ తప్పలేదు. ఎందుకిలా జరిగింది అంటే కాజల్ వద్ద కూడా సరైన సమాధానం లేదు. ఈ విషయంలో అమ్మడు సైతం అసంతృప్తిగా ఉందని ఆమె మాటల్ని బట్టి తెలుస్తుంది. ఒకేసారి ఇలా అగ్ర హీరోల చిత్రాల నుంచి ఇలాంటి అనుభవం ఎదురయ్యే సరికి అభిమానులు నిరాశలో కూరుకుపోతున్నారు.



## ఆంధ్ర, తెలంగాణ రైట్స్ ని సొంతం చేసుకున్న "ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్"



దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభు మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ "ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్". AGS ఎంటర్‌టైన్‌మెంట్ (P) Ltd బ్యానర్ పై కల్పతి ఎస్ అఘోరం, కల్పతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ ఈ సినిమాని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆంధ్ర, తెలంగాణ డిస్ట్రిబ్యూషన్ రైటర్స్ ని ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యుషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ LLP సొంతం చేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలలో చాలా గ్రాండ్ గా విడుదల చేయనుంది.

## "ఆదిపర్వం" సాంగ్ లాంఛ్



మంచులక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన సినిమా "ఆదిపర్వం". శివకంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రావుల వెంకటేశ్వర రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఏఐ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు కన్నడ, హిందీ, తమిళ, మలయాళంలో పీరియాడిక్ డ్రామాగా "ఆదిపర్వం" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మోగోటి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆదిపర్వం" సినిమా త్వరలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా సాంగ్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ - "ఆదిపర్వం" సినిమాకు తన పూర్తి సపోర్ట్ అందించిన రావుల వెంకటేశ్వర రావు గారికి, ఇతర సహ నిర్మాతలకు, ఘంటా శ్రీనివాసరావు గారికి థ్యాంక్స్. "ఆదిపర్వం" లాంటి భారీ చిత్రాన్ని ఇంత త్వరగా పూర్తి చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో వందలాది మంది కొత్త నటీనటులు నటించారు. మా ప్రాజెక్ట్ లోకి మంచు లక్ష్మి గారు రావడంతో ప్రాజెక్ట్ స్వరూపమే మారిపోయింది. సినిమాకు క్రేజ్ ఏర్పడింది. ఆమె నాగులాపురం నాగమ్మ క్యారెక్టర్ లో "ఆదిపర్వం"లో నటించారు. ఈ సినిమా కోసం ఆమె చేసిన యాక్షన్ సీక్వెన్సులు హైలైట్ అవుతాయి. 50 ఫీట్స్ నుంచి దూకే స్టంట్స్ మంచు లక్ష్మి చేశారు. ఆమె డెడికేషన్ కు హ్యాట్సాఫ్. అలాగే మా మ్యూజిక్ డైరెక్టర్స్, సినిమాటోగ్రాఫర్ హరీశ్ ఎంతో కష్టపడ్డారు. హరీశ్ నాతో ఐదో సినిమా చేస్తున్నాడు. "ఆదిపర్వం" లాంటి మంచి సినిమాను మీడియా వాళ్లంతా ప్రేక్షకుల దగ్గరకు చేరుస్తారని ఆశిస్తున్నా. అన్నారు. నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ - "ఆదిపర్వం" లాంటి భారీ చిత్రాన్ని ఇంత త్వరగా సీజీ వర్క్ తో సహా కంప్లీట్ చేస్తారని నేను అనుకోలేదు. ఈ సినిమాకు ఒక భగీరథ ప్రయత్నం చేశారు మా దర్శకుడు సంజీవ్ . ఆయన థ్యాంక్స్ చెబుతున్నా. టీమ్ అంతా ప్యాషన్ తో కష్టపడి పనిచేశారు. నేను లాస్ట్ ఇయర్ మొత్తం గాలిలోనే రోప్స్ పై స్టంట్స్ చేస్తూ ఉన్నాను. అంత యాక్షన్ చేయించారు ఈ సినిమాకు. మూడు లొకేషన్స్ లో వర్క్ చేశాను. "ఆదిపర్వం" టీమ్ అందరికీ థ్యాంక్స్. ఇప్పుడు "ఆదిపర్వం" చేశాను. దేవత అయినా దెయ్యం అయినా నన్నే అప్రోచ్ అవుతున్నారు. "ఆదిపర్వం" మీ అందరికీ నచ్చేలా ఉంటుందని చెప్పగలను. అన్నారు.



## కళింగ ఫస్ట్ లుక్ రిలీజ్

ప్రస్తుతం ఆడియెన్స్ టేస్ట్ మారిపోయింది. రొటీన్ మాస్ మసాలా కమర్షియల్స్ కంటే కంటెంట్, కాన్సెప్ట్ సినిమాలను చూసేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో సూపర్ హిట్ 'కిరోసిన్' ఫేమ్ ధృవ వాయు మరో కొత్త కాన్సెప్ట్ బేస్డ్ సినిమాతో రాబోతున్నారు. ధృవ వాయు ఈ 'కళింగ' చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడమే కాకుండా దర్శకత్వం వహిస్తున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. లెజెండరీ రైటర్ వి విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమా టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ని విడుదల చేసి టీంకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. కళింగ అనే టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తుంటే ఏదో ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతోన్నట్టుగా కనిపిస్తోంది. పోస్టర్‌లో హీరో, అతని వెనకాల లక్ష్మీ నరసింహ స్వామి ఉగ్ర రూపంలో ఉన్న విగ్రహం, హీరో చేతిలోని ఆ కాగడ.. మొత్తం ఆ సెటప్‌ను చూస్తుంటే సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యేలా కనిపిస్తోంది. ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని ఇవ్వబోతోందని ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చూస్తేనే అర్థం అవుతోంది.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.